www.vishalabharati.com
epaper:vishalabharati.com

# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

సంపుటి:02 సంచిక:36, శనివారం, 25.11.2023



# మాట తప్పం మడమ తిప్పం

- స్కీముల పేరుతో కేసీఆర్ స్కామ్ లకు పాల్పడ్డాడు
- తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ ను ఆదరించండి
- ఆరు గ్యారెంటీ స్కీమ్ లు అమలు చేస్తాం
- యశస్విని రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించండి

**తొర్రూరు, విశాల భారతి:**

"మాట అంటే తప్పం మడమ తప్పం" అని అన్నారు కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురాలు ప్రియాంక గాంధీ. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఇచ్చిన హామీలన్నింటిని నెరవేరుస్తామని అన్నారు. శుక్రవారం పాలకుర్తి నియోజకవర్గంలోని తొర్రూరులో నిర్వహించిని కాంగ్రెస్ విజయభేరి సభలో ప్రియాంక గాంధీ హాజరై మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రాన్ని 10 సంవత్సరాలు పాలించి అన్ని వర్గాలను మోసం చేసిన కేసీఆర్ ప్రభుత్వానికి గడువు ముగిసిందని అన్నారు. కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోడీ, రాష్ట్రంలో సీఎం కేసీఆర్ లు ప్రజాధనాన్ని దోచుకుంటున్నారని అన్నారు. బీఆర్ఎస్, బీజేపీ రెండు కుమ్మక్కయ్యాని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పేదల కోసం చేసిందేమీ లేదని, 10 ఏళ్లుగా అధికారంలో ఉన్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అహంకారంతో విర్రవీగుతున్నాయని ఆరోపించారు. రాష్ట్రంలో రోజురోజుకు మహిళలపై అత్యాచారాలు, హత్యలు పెరుగుతున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. తప్పు చేసిన పిల్లలను తల్లిదండ్రులు బుద్ధి చెప్పినట్లుగానే ప్రజల ఆకాంక్షను మర్చిపోయిన ప్రభుత్వాలకు ఓటు ద్వారా తగిన బుద్ధి చెప్పాలని కోరారు. తెలంగాణ రాష్ట్రం బలిదానాలతో

..మిగతా 3 లో



## కేసీఆర్‌ది..
## హిరణ్యకశ్యపుడి స్వభావం

- ఆయనది అప్రజాస్వామిక మనస్తత్వం
- అపాయింట్‌మెంట్ ఇవ్వలేని ఇరుకైన ఆలోచన
- వచ్చే ఎన్నికల్లో ప్రజలే బుద్ధిచెబుతారు
- బీజేపీ స్టేట్ చీఫ్, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి
- సీఎం కేసీఆర్ కు బహిరంగ లేఖ

..మిగతా 5 లో



## కేసీఆర్ ను ఫాంహౌస్‌కు పంపించాలి

- రైతులకు, విద్యార్థులకు ఇచ్చిన హామీలు ఏమయ్యాయి
- 2018 ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయలేదు
- ఎన్నికల పరీక్షల్లో ప్రజలు అప్రమత్తంగా ఓటు వెయ్యాలి.
- కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్

2 లో



## అవినీతి పరులను జైలుకు పంపిస్తాం

- పదేండ్లుగా ఇచ్చిన హామీలు నెరవేర్చలేదు
- కుటుంబ పాలనకు బీజేపీ వ్యతిరేకం
- కేసీఆర్ కుటుంబం అవినీతిలో కూరుకుపోయింది
- కేంద్ర రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

తెలంగాణలో ఎన్నికల దృష్ట్యా దేశంలో ముఖ్య నాయకులందరూ ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్నారు. జాతీయ పార్టీల క్యాంపెయినర్లు రాష్ట్రంలో వివిధ నియోజకవర్గాల్లో జరుగుతున్న సమావేశాల్లో పాల్గొని.. ఆయా పార్టీల తరుపున ఎన్నికల ప్రచారం చేస్తున్నారు. ఈ క్రమంలోనే బీజేపీకి సంబంధించిన అగ్ర నాయకులు ఇప్పటికే పలువురు నాయకులు రాష్ట్రంలో పర్యటించారు. ఈ క్రమంలోనే కేంద్ర రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఎన్నికల ప్రచారానికి హాజరయ్యారు. మేడ్చల్ జిల్లా కీసర మండలం రాంపల్లిలో బీజేపీ నాయకులు నిర్వహించిన సకల జనుల సంకల్ప సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ రాష్ట్రంలో 10 సంవత్సరాలుగా హామీలు ఇచ్చి.. వాటిని నెరవేర్చలేదని విమర్శించారు. తెలంగాణలో కచ్చితంగా బీజేపీ ప్రభుత్వాన్ని నెలకొల్పుతామని రాజ్‌నాథ్ సింగ్ ధీమా వ్యక్తం చేశారు. 27 సంవత్సరాలుగా గుజరాత్‌ను దేశంలోనే ఒక మోడల్‌గా అభివృద్ధి చేశామని.. తెలంగాణ ఎందుకు అభివృద్ధి చెందలేదని కేసీఆర్‌ను ప్రశ్నించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం, కేసీఆర్ కుటుంబం అవినీతిలో కూరుకుపోయిందని వ్యాఖ్యలు చేశారు. బీజేపీ అధికారంలోకి రాగానే కుటుంబ పాలనకు వ్యతిరేకంగా పని చేస్తుందని భరోసా ఇచ్చారు. అటల్ బిహారీ వాజపేయి నుంచి, మోదీ వరకు నాయకులపై ఏ ఒక్క అవినీతి మచ్చ లేదని తెలిపారు. కుటుంబానికి ఒక్క ఉద్యోగం ఇస్తానని చెప్పిన కేసీఆర్.. మోసం చేసి పేపర్ లీకేజ్‌లు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దళితులకు మూడు ఎకరాల భూమి ఇస్తామని.. ఏ ఒక్క దళితుడికీ ఇవ్వలేదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో అవినీతి జరిగిందని.. బీజేపీ అధికారంలోకి

..మిగతా 2 లో



## బర్రెలక్కకు సెక్యూరిటీ కల్పించండి

- ఎన్నికలు పూర్తయే వరకు గన్ మన్ ను ఏర్పాటు చేయండి
- స్వతంత్ర అభ్యర్థులకు భద్రత కల్పించాల్సిన బాధ్యత ఈసీదే
- పోలీసులు కార్లు చెక్ చేస్తే సరిపోతుందా?
- హైకోర్టు కీలక ఆదేశాలు

..మిగతా 2 లో



## డీప్ ఫేక్ కుట్రకు కాంగ్రెస్ రెడీ

- త్వరలోనే వీడియోలు వచ్చే చాన్స్
- బీఆర్ఎస్ లీడర్లు జాగ్రత్తగా ఉండండి
- ఐటీ మంత్రి కేటీఆర్

..మిగతా 2 లో

## పార్టీ మారినోళ్లను తరిమికొట్టండి

### ఆ 12 మందిని ఓడగొట్టండి

- అసెంబ్లీ గేటు కూడా తాకనివ్వొద్దు
- కేసీఆర్ ఫామ్ హౌస్ చుట్టూ రిజర్వాయర్లే
- నల్లగొండకు నీళ్లేవి?
- నకిరేకల్ బహిరంగసభలో రేవంత్ రెడ్డి

..మిగతా 5 లో





# ఈడీపై లీగల్‌గా ఫైట్ చేస్తా

**విశాలభారతి,మంచిర్యాల:**

ఈడీపై లీగల్‌గా ఫైట్ చేస్తానని చెన్నూరు కాంగ్రెస్ అభ్యర్థి, మాజీ ఎంపీ వివేక్ వెంకటస్వామి వ్యాఖ్యానించారు. శుక్రవారం నాడు ఆయన మీడియాతో మాట్లాడుతూ ...''సోదాల తర్వా ఈడీ అధికారులు తప్పుడు ప్రకటన ఇచ్చారు. నేను లీగల్‌గా బిజినెస్ చేస్తున్నాను. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే కరెంట్ ఉండదని సీఎం అంటున్నారు. 2004లోనే ఉచిత కరెంట్ ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదే. కేసీఆర్ ఓటమి భయంతో మాట్లాడుతున్నారు. 85 ప్లస్ సీట్లతో కాంగ్రెస్ గెలుస్తుంది.బీఆర్ఎస్‌పార్టీ ఈ ఎన్నికల్లో కేవలం 20 సీట్లు గెలుస్తుంది. భూస్వాములకు రైతుబంధు ఎందుకు ఇస్తున్నారు. కౌలు రైతులకు కాంగ్రెస్ అండగా ఉంటుంది'' అని వివేక్ వెంకటస్వామి పేర్కొన్నారు.

# అవినీతి పరులను జైలుకు పంపిస్తాం

**మొదటిపేజీ తరువాయి**

రాగానే అవినీతికి పాల్పడిన వారిని జైలుకు పంపిస్తామని రాజ్‌నాథ్ సింగ్ హెచ్చరించారు.
కేంద్రంలో ప్రధాని మోదీ పాలన ఆదర్శనీయంగా కొనసాగుతోందని.. తెలంగాణలో ప్రజాస్వామ్య పరిపాలన నడవడం లేదని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. ఆర్టికల్ 370, ట్రిపుల్ తలాక్‌తో పాటు ఎన్నో సంచలనాత్మక అంశాలను పరిష్కరించామని తెలిపారు. పార్లమెంట్‌లో అనేక బిల్లులు ప్రవేశపెట్టామని చెప్పారు. 2025 జనవరి 22న అయోధ్యలో రామ మందిర ప్రారంభం కానుందని.. తెలంగాణ ప్రజలందరూ దర్శించుకోవాలని సూచించారు. దేశంలోనే అత్యంత విశ్వసనీయ పార్టీ బీజేపీని తెలంగాణలో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

# కేసీఆర్ ను ఫాంహౌస్ కు పంపించాలి

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

రాష్ట్రంలో పోలింగ్ సమయం దగ్గరపడటంతో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారం తారాస్థాయికి చేరుకుంది. పార్టీ అగ్ర నేతలతో ముమ్మరంగా రోడ్ షోలు, సభలతో ప్రచార హోరు జోరుగా కొనసాగుతుంది. అందులో భాగంగానే కాంగ్రెస్‌కు మద్దతుగా కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ రెండు రోజుల పర్యటన నిమిత్తం తెలంగాణకు వచ్చారు. ఈ సందర్భంగా స్టేషన్ ఘన్పూర్లో జరిగిన సభలో ఆయన ప్రసంగించారు. సభలో డీకే శివకుమార్ మాట్లాడుతూ.. ఇచ్చిన మాటకు కట్టుబడి సోనియాగాంధీ నాడు తెలంగాణ రాష్ట్రం ఇచ్చిందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఇస్తే బీఆర్ఎస్ (అప్పటి టీఆర్ఎస్) పార్టీని కాంగ్రెస్లో విలీనం చేస్తానని ముఖ్యమంత్రి కేసీఆర్ మాట తప్పారని పేర్కొన్నారు. 2018 శాసనసభ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కేసీఆర్ అమలు పరచలేదన్నారు. రాష్ట్రంలో ఎన్ని డబుల్ బెడ్ రూంలు ఇచ్చారు? రైతులకు, విద్యార్థులకు ఇచ్చిన హామీలను ఏమయ్యాయి అంటూ శివకుమార్ ప్రశ్నించారు. రాబోయే 5 ఏళ్ల భవిష్యత్ కోసం మనం పరీక్షకు వెళుతున్నామని.. మీరు ఎవరికి మార్కులు వేస్తారో.. మీరే నిర్ణయం తీసుకోవాలని ప్రజలకు సూచించారు.

ప్రజా ప్రభుత్వాలకు ఐదేళ్లకు వచ్చే ఎన్నికల పరీక్షల్లో ప్రజలు అప్రమత్తంగా ఓటు అనే మార్కును వేసి సరైన ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలి. దేశ ప్రధాని మోదీ మాట్లాడుతూ.. దేశంలో అత్యంత అవినీతి ముఖ్యమంత్రి కేసీఆర్ అని చెప్పారు. ఆ అవినీతి సీఎం వల్లే కాళేశ్వరం మేడిగడ్డ ప్రాజెక్టు కుంగింది. రూ.లక్ష కోట్ల అవినీతి జరిగింది. అటువంటి కేసీఆర్ను పర్మినెంట్గా ఓడించి.. ఫాంహౌస్కు అంకితం చేయాలని ప్రజలను నేను అభ్యర్థిస్తున్నాను. ఇవాళ మార్పుకోసమే ఎన్నో రాజకీయ పార్టీలు కాంగ్రెస్కు మద్దతుగా నిలుస్తున్నాయి.డీకే శివకుమార్, కర్ణాటక ఉపముఖ్యమంత్రి దేశంలో అత్యంత అవినీతి ముఖ్యమంత్రి కేసీఆర్ అని దేశ ప్రధాని నరేంద్ర మోదీనే చెప్పారన్నారు. కేసీఆర్, కేటీఆర్‌ను ఓడించి.. పర్మినెంట్‌గా ఫాం హౌస్‌లో ఉంచాలని డీకే పిలుపునిచ్చారు. తెలంగాణలో హస్తం పార్టీ అధికారంలోకి రావాలని సీపీఐ, వైఎస్సార్టీపీ మద్దతిస్తున్నాయని తెలిపారు. డిసెంబర్ 9న తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే 6 గ్యారంటీలు తప్పక అమలు చేస్తామన్నారు. కర్ణాటకలో కాంగ్రెస్ ఇచ్చిన 5 గ్యారంటీలు అమలవుతున్నాయో లేదో తెలుసుకొని మాట్లాడాలని కేసీఆర్, కేటీఆర్లకు సవాలు విసురుతున్నానన్నారు.మళ్లీ వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాలన పునరావృతం : ఏఐసీసీ అధ్యక్ష పదవిలో ఒక దళితుడిని కూర్చోబెట్టిన ఘనత కాంగ్రెస్ పార్టీదని డీకే స్పష్టం చేశారు. తమ రాష్ట్రంలా.. తెలంగాణలోనూ కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని శివకుమార్ ధీమా వ్యక్తం చేశారు. పదేళ్లు అధికారంలో ఉండి ఇచ్చిన హామీలను నిలబెట్టని కేసీఆర్ ప్రభుత్వం మనకు అవసరమా? అని ప్రశ్నించారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారం చేపట్టిన మొదటి రోజే ఆరు గ్యారెంటీల హామీలపై సంతకం చేస్తుందని సోనియా, రాహుల్, ఖర్గే తరపున చెబుతున్నానన్నారు. గతంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో జరిగిన అభివృద్ధి.. మళ్లీ రాష్ట్రమంతా పునరావృతమౌతుందని డీకే శివకుమార్ పేర్కొన్నారు. స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గ అభ్యర్థి సింగపురం ఇందిర తక్కువ ఓట్లతో గతంలో ఓడిపోయారని.. ఈ దఫా అలా కాకూడదన్నారు. అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు.

# డీప్ ఫేక్ కుట్రకు కాంగ్రెస్ రెడీ

- **త్వరలోనే వీడియోలు వచ్చే చాన్స్**
- **బీఆర్ఎస్ లీడర్లు జాగ్రత్తగా ఉండండి**
- **ఐటీ మంత్రి కేటీఆర్**



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** తెలంగాణ ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఎన్నికల ప్రచారం ఊపందుకుంది. ఆయా పార్టీల నేతలు ప్రజల్లోకి తమ మేనిఫెస్టో, హామీలను విస్తృతంగా తీసుకెళ్తున్నారు. అలాగే, ప్రత్యర్థి పార్టీలపైనా విమర్శనాస్త్రాలు సంధిస్తున్నారు. రోడ్ షోలు, బహిరంగ సభలు, ర్యాలీలు, కార్నర్ మీటింగ్స్ వంటి వాటి ద్వారానే కాకుండా సోషల్ మీడియాను సైతం విస్తృతంగా వినియోగిస్తున్నారు. అధికార, ప్రతిపక్ష అగ్ర నేతల మధ్య 'ఆరోపణలు, ప్రత్యారోపణల' జోరు కనిపిస్తోంది. ఈ క్రమంలో మంత్రి కేటీఆర్ బీఆర్ఎస్ శ్రేణులు, అభిమానులు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఓటమి అంచున ఉన్న కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్ పార్టీపై డీప్ ఫేక్ వీడియోలు రావొచ్చని చెప్పారు. 'ఎన్నికలకు కొద్ది రోజుల సమయమే ఉంది. స్కామ్ గ్రెస్ స్కామర్ల నుంచి రానున్న 4, 5 రోజుల్లో అనేక తప్పుడు/డీప్ ఫేక్ వీడియోలు రావొచ్చు. ఎవరో మోసపూరిత వలలో చిక్కుకోవద్దు. ఫేక్ వార్తలు ప్రచారం చేసే అవకాశం ఉంది. బీఆర్ఎస్ సైనికులు అప్రమత్తంగా ఉండాలి. ఇలాంటి వాటి పట్ల ఓటర్లను చైతన్యం చేయాలి.' అని ట్విట్టర్ వేదికగా సూచించారు.

# బర్రెలక్కకు సెక్యూరిటీ కల్పించండి

**విశాల భారతి స్టేట్ బ్యూరో :**

నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నుంచి స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న బర్రెలక్కకు (కర్నె శిరీష) భద్రత కల్పించాలని హైకోర్టు ఆదేశాలు ఇచ్చింది. ఎన్నికలు పూర్తి అయ్యే వరకూ ఒక గన్ మెన్ ఆమె వెంట ఉండాలని, ఆమె నిర్వహించబోయే పబ్లిక్ మీటింగ్ లకు భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. ఈ సందర్భంగా హైకోర్టు ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. కేవలం గుర్తింపు ఉన్న పార్టీలకు మాత్రమే భద్రత కల్పించడం సరికాదని, ముప్పు ఉన్న ప్రతి అభ్యర్థికి సెక్యూరిటీ ఇవ్వాలని హైకోర్టు నిర్దేశించింది. పోలీసుల బాధ్యత కేవలం కార్లు చెక్ చేయడం కాదని కీలక వ్యాఖ్యలు చేసింది.
రెండు రోజుల క్రితం కొల్లాపూర్ లో ప్రచారం నిర్వహిస్తున్న బర్రెలక్కపై దాడి జరిగిన సంగతి తెలిసిందే. పెద్దకొత్తపల్లి మండలం వెన్నచర్ల గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న సమయంలో కొందరు గుర్తు తెలియని వ్యక్తులు బర్రెలక్కతో పాటు ఆమె తమ్ముడిపై కూడా దాడి చేశారు. ఆమె తమ్ముడిని తీవ్రంగా గాయాలపాలు చేశారు.
ఈ దాడి నేపథ్యంలోనే తనకు 2 + 2 గన్ మెన్లతో భద్రత కల్పించాలని బర్రెలక్క తెలంగాణ హైకోర్టులో పిటిషన్ వేసింది. శుక్రవారం (నవంబరు 24) దీనిపై విచారణ జరిగింది. హైకోర్టుకు వెళ్లడానికి మద్దతుగా అంతర్జాతీయ న్యాయవాదుల సంఘం నాయకులు కావేట శ్రీనివాసరావు, కరణం రాజేశ్, ఆదిత్య దొడ్డల అండగా ఉన్నారు. బర్రెలక్కకు రక్షణ కల్పించాలని ఎస్పీని కూడా కోరతామని అన్నారు.

# 'డబుల్' ఇండ్ల పంపిణీలో..
# సుధీర్‌రెడ్డి బరితెగింపు

**పీఏలు, పని మనుషులు, ఆఫీస్ సిబ్బంది, బంధువులకు ఇండ్లు**
**ఫొటోగ్రాఫర్ 'క్రిష్ణ సాగర్' భార్యకు 'డబుల్' ఇల్లు కేటాయింపు**
**బినామీలకు ఇండ్లు పంచి.. వారి ఆధ్వర్యంలో ఇండ్ల విక్రయాలు**
**కనీసం అప్లై చేసుకోని నాన్‌లోకల్స్‌కు నియోజకవర్గంలో ఇండ్లు**
**దరఖాస్తు చేసుకున్న ఎల్బీనగర్ పేద ప్రజలకు అన్యాయం**
**ఎంఆర్‌డీసీ సిబ్బంది జీత భత్యాల్లోనూ 'దేవిరెడ్డి' చీప్‌ట్రిక్స్**
**ఎమ్మెల్యే అవినీతి బాగోతం చిట్టా విప్పిన బీజేపీ నేతలు**









**ఎల్బీనగర్, విశాల భారతి:**

'ఎల్బీనగర్‌ను ఎంతో ఉద్ధరించానని ప్రచార వేదికలపై సుద్దులు చెప్తున్న ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి కక్కుర్తి చేష్టలను, బరితెగింపు బాగోతం ఇదిగో వినండి' అంటూ ఎల్బీనగర్‌బీజేపీ నేతలు బట్టబయలు చేశారు. వ్యక్తిగత సిబ్బంది జీతభత్యాల్లో కక్కుర్తి మొదలుకొని పేదల డబుల్‌బెడ్‌రూమ్‌ఇండ్ల వరకు ప్రభుత్వ పథకాల అమలులో బరితెగించి వ్యవహరించారని ఆధారాలు బయటపెట్టారు. ఎల్బీనగర్‌బీజేపీ పార్టీ ఆఫీస్‌లో గురువారం బీజేపీ అభ్యర్థి సామ రంగారెడ్డి, నియోజకవర్గంలోని ఆయా డివిజన్ల బీజేపీ కార్పొరేటర్లు వంగ మధుసూదన్, కొప్పుల నర్సింహారెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, ప్రేమ్‌మహేశ్వర్‌రెడ్డి, పవన్‌కుమార్, చింతల సురేందర్ యాదవ్ తో కలిసి ప్రెస్‌మీట్‌నిర్వహించారు.

**ఈ సందర్భంగా వంగ మధుసూదన్‌మాట్లాడుతూ..**
"ప్రజా ప్రతినిధిగా ప్రజల కోసం ఆలోచించాల్సిన ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి తన అవినీతి ఆకలితో, కక్కుర్తి చేష్టలతో రాష్ట్రంలోనే ఏ ఎమ్మెల్యే చేయని విధంగా బరితెగించి వ్యవహరించారు. అవినీతి మకిలీ పట్టిన ఎల్బీనగర్‌ను బీజేపీ ఎమ్మెల్యే గెలవగానే గోమూత్రంతో శుద్ధి చేస్తాం."అని అన్నారు.
'ఎమ్మెల్యే కమ్‌మూసీ రివర్‌డెవలప్‌మెంట్‌చైర్మన్‌అయిన సుధీర్‌రెడ్డి తన ఆఫీసులోని పీఏలు, ఇతర వ్యక్తిగత సిబ్బందికి ప్రభుత్వ జీత భత్యాలు ఇవ్వాలని ప్రభుత్వానికి లేఖ రాశారు. వారి పేర్లపై స్పెషల్‌అకౌంట్లు ఓపెన్‌చేయించి ఆ అకౌంట్లను ఎమ్మెల్యే ఇంటి మనుషులే రన్‌చేస్తారు. సంబంధిత ఏటీఎం కార్డులు కూడా వారే వాడుతారు. వచ్చే శాలరీ రూ. 20వేలు ఉంటే.. అందులో వీరు మాట్లాడుకున్న రూ. 10,000 ఇస్తారు. అందులోనూ చేతివాటం ప్రదర్శిస్తారు.
తెలంగాణ ఆత్మగౌరవ ఇండ్ల పేరుతో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన 'డబుల్' బెడ్‌రూం ఇండ్లు పేదలకు పారదర్శకంగా అందించాల్సింది పోయి.. అందులోనూ సుధీర్‌రెడ్డి బరితెగించి వ్యవహరించారు. దరఖాస్తు చేసుకుని దాదాపు ఎనిమిదేండ్లుగా ఎదురు చూస్తున్న నిరుపేదలకు మోసం చేసి .. తన ఇంట్లో వంట మనిషి, డ్రైవర్ , ఫొటోగ్రాఫర్, వాచ్ మెన్, ఎలక్ట్రీషన్, తనకు సలహాలు ఇచ్చే ఇంజినీర్లు, కోట్ల విలువ జేసే ఆస్తులున్నవారికి కూడా 'డబుల్' ఇండ్లు కట్టబెట్టారు. కనీసం వారు అప్లై చేసుకోకపోయినా ఇండ్లను పంపిణీ చేయడం గమనార్హం.

**ఇండ్ల విక్రయంలో కమలా సుధీర్‌రెడ్డి హస్తం..**
ఇండ్ల విక్రయంలో కమలా సుధీర్‌రెడ్డి హస్తం ఉన్నట్లు వంగ మధుసూదన్‌రెడ్డి ఆరోపించారు. కమలా సుధీర్ రెడ్డి రూ. 8 లక్షలకు ఇండ్లు అమ్ముకున్నారని తెలిపారు. ఎన్ . సుజాత భర్త పేరు కృష్ణ, ఎ. మధుసూదన్‌రెడ్డి, భార్య అనిత , బి సరికళ భర్త పేరు బాలరాజు, తదితరులకు ఇండ్లు విక్రయించారన్నారు. అదేవిధంగా చేవెళ్ల నియోజకవర్గంలోని ధరూర్‌మండలంలో సుధీర్‌రెడ్డి 50 ఎకరాలు భూమి ఉంది. సదరు భూమి పక్కన యాదయ్య అనే రైతు భూమి ఉంది. సుధీర్‌రెడ్డి భూమిలోకి బాట సమస్య ఉండడంతో ఆయనను మెప్పించడం కోసం ఎల్బీనగర్‌లో డబుల్‌ఇల్లు కేటాయించారు. అదే విధంగా కె. సత్తయ్య తండ్రి పాపయ్య కు నాగోల్‌లోని నాంచారమ్మ కాలనీలో 'డబుల్‌బెడ్‌రూం ' ఇల్లు కేటాయించారు.

**సీఎంఆర్ఎఫ్‌లో రూ. 19 లక్షలు ఖతం..**
అత్తమామ అనారోగ్యం పేరు మీద సీఎం రిలీఫ్ ఫండ్ రూ. 19లక్షలు, సిబ్బంది జీతాల పేరు మీద లక్షల రూపాయలు సుధీర్‌రెడ్డి స్వాహా చేశాడని మధుసూదన్ రెడ్డి ఆరోపించారు. శుక్రవారం సుధీర్‌రెడ్డి భూ కబ్జాల బాగోతం కూడా బయట పెడ్తామన్నారు. 'ఇలాంటి ఎమ్మెల్యేను ఎల్బీనగర్ ప్రజలు క్షమించరు' అని అన్నారు ఓటు ద్వారా తగిన బుద్ధి చెప్పడం ఖాయమని హెచ్చరించారు.

**'డబుల్' ఇండ్లు పొందిన ఎమ్మెల్యే ఆఫీసుల సిబ్బంది వివరాలు..**

**ఎమ్మెల్యే, ఎమ్మార్డీసీ చైర్మన్‌అయిన సుధీర్‌రెడ్డి పీఏ తోటకూర సతీష్ కుమార్‌భార్య పి. సుష్మ కు డబుల్‌బెడ్ రూం ఇల్లు కేటాయించారు. మరో పీఏ కృపారాజు భార్య తులసికి, ఈమె సుధీర్‌రెడ్డి ఇంట్లో పని మనిషి కూడా.. అదే విధంగా ఫొటో గ్రాఫర్ క్రిష్ణ సాగర్ భార్యనవ్య మాధురి కి కూడా డబుల్ ఇల్లు కేటాయించారు. ఇంట్లో కుక్‌నక్క దేవిక నాగరాజుకు, సుధీర్‌రెడ్డి వ్యక్తిగతంగా నిర్మించుకునే బిల్డింగ్స్‌కు సివిల్‌ఇంజినీర్‌గా పనిచేసే ఎం. ప్రవీణ్, దేవిరెడ్డి కమలాసుధీర్‌రెడ్డి డ్రైవర్ మొగులప్ప, గచ్చిబౌలి సైట్‌ఇంజినీర్ బి. దిలీప్‌కుమార్, సుధీర్‌రెడ్డి వియ్యంకుడి డ్రైవర్ చెన్నకేశవ్, ఎమ్మెల్యే ఇంట్లో పనిచేసే ఎలక్ట్రీషన్‌కాజా మొయినుద్దీన్ భార్య సయ్యద్‌ఆఫ్రీన్‌మహ్మద్, పండుగలు, పబ్బాలకు పిండివంటలు చేసే విజయవాడకు చెందిన పి. లక్ష్మి తదితరులు ఉన్నారు.**







బీజేపీ ఎల్బీనగర్ డివిజన్ లోని ప్రతి కార్పొరేటర్ రంగారెడ్డి గెలుపు కోసం పని చేస్తారు అని అన్నారు. ఒక కబ్జాకోరు, అవినీతి పరుడు, అధికారాన్ని తన స్వార్థం కోసం, కుటుంబం కోసం వాడుకుంటున్నారని మండిపడ్డాదరు.

**ప్రజాకోర్టులో దోషిగా నిలబెడ్తం**
అనంతరం ఎల్బీనగర్‌బీజేపీ అభ్యర్థి సామ రంగారెడ్డి మాట్లాడుతూ సుధీర్‌రెడ్డి అవినీతి, పేదలకు అన్యాయం చేసిన చిట్టా రెడీగా ఉందని ప్రజా కోర్టులో దోషిగా నిలబెట్టి తీరుతం అన్నారు. సుధీర్‌రెడ్డి బాధితులకు అండగా ఉంటాం.. వాళ్ల బినామీల కబ్జా దోపిడీ బాగోతాన్ని బయట పెట్టి తీరుతం అన్నారు. ప్రజలు బీజేపీ వైపు చూస్తున్నారు. బీజేపీ పార్టీ ఏ అవినీతి పరుడిని వదలదు. కబ్జా దారులను అస్సలు వదలదని అన్నారు. అన్నింటిని మిత్తితో సహా కక్కిస్తామని, ఎల్బీనగర్ ప్రజలకు అభివృద్ధి పరంగా అన్ని రకాలుగా బీజేపీ కార్పొరేటర్లు, ప్రజల ఆశీర్వాదంతో ఎమ్మెల్యే మీ బిడ్డ సామ రంగారెడ్డి కలసి కట్టుగా అభివృద్ధి పైన దృష్టి పెడ్తం అని అన్నారు. ఈ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శ్రీనివాస్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ కొత్త రవీందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.






# అవినీతి ఊడలమర్రి కల్వకుంట్ల ఫ్యామిలీ

- **ఈ చీడ పీడను అంతం చేసేందుకు ఎదురుచూస్తున్నారు**
- **హిమాచల్, కర్ణాటకలో చెల్లని గ్యారంటీలు ఇక్కడెలా చెల్లుతాయి?**
- **ఎంపీ రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్**

**విశాలభారతి, స్టేట్‌బ్యూరో:**
కల్వకుంట్ల కుటుంబం అవినీతి ఊడల మర్రిలా విస్తరించిందని రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్ ఆరోపణలు చేశారు. సోమాజిగూడ బీజేపీ మీడియా సెంటర్ లో శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వంపై విసిగిన ప్రజలు మార్పుకోరుకుంటున్నారని, తెలంగాణ ప్రజలు బీజేపీకే ఓటేయాలని డిసైడయ్యారని పేర్కొన్నారు. ఈ చీడపీడను అంతంచేసే రోజు కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారన్నారు. బీజేపీ మేనిఫెస్టోను అన్ని వర్గాల ప్రజలు ఆదరిస్తున్నారని వెల్లడించారు. రైతుకు ఊరటనిచ్చేలా తమ హామీలు, ప్రణాళికలు ఉన్నాయని ఆయన తెలిపారు. హిమాచల్ ప్రదేశ్, కర్నాటకలో చెల్లని కాంగ్రెస్ గ్యారెంటీలు తెలంగాణలో ఎలా చెల్లుతాయని లక్ష్మణ్ ప్రశ్నించారు.

# అవినీతి పరులను జైలుకు పంపిస్తాం

- **పదేండ్లుగా ఇచ్చిన హామీలు నెరవేర్చలేదు**
- **కుటుంబ పాలనకు బీజేపీ వ్యతిరేకం**
- **కేసీఆర్ కుటుంబం అవినీతిలో కూరుకుపోయింది**
- **కేంద్ర రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్**



**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**
తెలంగాణలో ఎన్నికల దృష్ట్యా దేశంలో ముఖ్య నాయకులందరూ ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్నారు. జాతీయ పార్టీల క్యాంపెయినర్లు రాష్ట్రంలో వివిధ నియోజకవర్గాల్లో జరుగుతున్న సమావేశాల్లో పాల్గొని.. ఆయా పార్టీల తరుపున ఎన్నికల ప్రచారం చేస్తున్నారు. ఈ క్రమంలోనే బీజేపీకి సంబంధించిన అగ్ర నాయకులు ఇప్పటికే పలువురు నాయకులు రాష్ట్రంలో పర్యటించారు. ఈ క్రమంలోనే కేంద్ర రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఎన్నికల ప్రచారానికి హాజరయ్యారు. మేడ్చల్ జిల్లా కీసర మండలం రాంపల్లిలో బీజేపీ నాయకులు నిర్వహించిన సకల జనుల సంకల్ప సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ రాష్ట్రంలో 10 సంవత్సరాలుగా హామీలు ఇచ్చి.. వాటిని నెరవేర్చలేదని విమర్శించారు. తెలంగాణలో కచ్చితంగా బీజేపీ ప్రభుత్వాన్ని నెలకొల్పుతామని రాజ్‌నాథ్ సింగ్ ధీమా వ్యక్తం చేశారు. 27 సంవత్సరాలుగా గుజరాత్‌ను దేశంలోనే ఒక మోడల్‌గా అభివృద్ధి చేశామని.. తెలంగాణ ఎందుకు అభివృద్ధి చెందలేదని కేసీఆర్‌ను ప్రశ్నించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం, కేసీఆర్ కుటుంబం అవినీతిలో కూరుకుపోయిందని వ్యాఖ్యలు చేశారు. బీజేపీ అధికారంలోకి రాగానే కుటుంబ పాలనకు వ్యతిరేకంగా పని చేస్తుందని భరోసా ఇచ్చారు. అటల్ బిహారీ వాజపేయి నుంచి, మోదీ వరకు నాయకులపై ఏ ఒక్క అవినీతి మచ్చ లేదని తెలిపారు. కుటుంబానికి ఒక్క ఉద్యోగం ఇస్తానని చెప్పిన కేసీఆర్.. మోసం చేసి పేపర్ లీకేజ్‌లు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దళితులకు మూడు ఎకరాల భూమి ఇస్తామని.. ఏ ఒక్క దళితుడికీ ఇవ్వలేదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో అవినీతి జరిగిందని.. బీజేపీ అధికారంలోకి రాగానే అవినీతికి పాల్పడిన వారిని జైలుకు పంపిస్తామని రాజ్‌నాథ్ సింగ్ హెచ్చరించారు. కేంద్రంలో ప్రధాని మోదీ పాలన ఆదర్శనీయంగా కొనసాగుతోందని.. తెలంగాణలో ప్రజాస్వామ్య పరిపాలన నడవడం లేదని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. ఆర్టికల్ 370, ట్రిపుల్ తలాక్‌తో పాటు ఎన్నో సంచలనాత్మక అంశాలను పరిష్కరించామని తెలిపారు. పార్లమెంట్‌లో అనేక బిల్లులు ప్రవేశపెట్టామని చెప్పారు. 2025 జనవరి 22న అయోధ్యలో రామ మందిర ప్రారంభం కానుందని.. తెలంగాణ ప్రజలందరూ దర్శించుకోవాలని సూచించారు. దేశంలోనే అత్యంత విశ్వసనీయ పార్టీ బీజేపీని తెలంగాణలో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.



# మాట తప్పం మడమ తిప్పం

- స్కీముల పేరుతో కేసీఆర్ స్కామ్ లకు పాల్పడ్డాడు
- తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ ను ఆదరించండి
- ఆరు గ్యారెంటీ స్కీమ్ లు అమలు చేస్తాం
- యశస్విని రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించండి

మొదటిపేజీ తరువాయి

ఏర్పడిందని, రాష్ట్రం పురోగతి సాధించాలంటే తెలంగాణ రాష్ట్రంలో మార్పు రావాలని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలి అని అన్నారు. నిరుద్యోగంలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే మొదటి స్థానంలో ఉందని, విద్యార్థులు కష్టపడి చదివి పరీక్షలు రాస్తే పేపర్లు లీకులు చేస్తున్నారని అన్నారు. ఉద్యోగాలు రాక అనేకమంది ఆత్మహత్యలు చేసుకున్నారని, ఇటీవల ప్రవళిక ఆత్మ హత్య చేసుకుంటే ఆమె పరీక్ష రాయలేదని బీఆర్ఎస్ నాయకులు మాట్లాడడం సిగ్గుచేటన్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రాలలో రెండు లక్షల పైగా ఉద్యో గాలు కల్పించామని, తెలంగాణలో కాంగ్రెస్ అధికారం లోకి రాగానే అంతకు మించి ఉద్యోగాలు కల్పిస్తామని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే జాబ్ క్యాలెం డర్ ప్రకటించి ఉద్యోగాలు భర్తీ చేస్తామని అన్నారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీ స్కీం లను తప్పకుం డా అమలు చేసి తీరుతామన్నారు. తెలంగాణ లో యువ శక్తి, నారీశక్తి చూస్తే గర్వంగా ఉందన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా ప్రతి 18 సంవత్సరాలు దాటిన మహిళ లకు ప్రతినెల రూ.2500, రూ 500 కే గ్యాస్ అందిస్తామ న్నారు. మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తామన్నారు. రైతు భరోసా పథకం ద్వారా రైతులకు ప్రతి సంవత్సరం రైతుబంధు రూ.15 వేలు, కౌలు రైతులకు రూ.12 వేలు అందిస్తామన్నారు. గృహజ్యోతి పథకం ద్వారా నిరుపేదలు ఇల్లు నిర్మించుకునేందుకు ఇంటి స్థలంతో పాటు రూ.5 లక్షలు అందిస్తామన్నారు. రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామన్నారు. ఆరోగ్యశ్రీ పథకం ద్వారా వైద్యం కోసం రూ.10 లక్షలు అం దిస్తామన్నారు. యువ వికాసం పథకం ద్వారా ఉన్నత చదువులకు రూ.5 లక్షలు అందిస్తామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ కుటుంబ పాలన కొనసాగిస్తున్నారని విమర్శించారు. పది సంవత్సరాలుగా ఎలాంటి అభివృ ద్ధి చేయకుండా కేవలం తన కుటుంబ అభివృద్ధికే కేసీఆర్ ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ప్రజాధనంతో ఫామ్ హౌజ్ కట్టుకొని జల్సాలు చేస్తున్నారని విమర్శించారు. కాలేశ్వరం, మిషన్ భగీరథ ప్రాజెక్టుల పేరుతో లక్షల కోట్ల రూపాయలు దోచుకున్నారని కేసీఆర్ పై విరు చుకుపడ్డారు. కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వాలు ప్రజా సమస్యలను పట్టించుకోవడంలో విఫలమయ్యాయని ఆరోపించారు. బీజేపీ, ఎంఐఎం పార్టీలు బీఆర్ఎస్ కు మద్దతుగా ఉన్నాయని అన్నారు. పాలకుర్తిలో ఝాన్సీరెడ్డి, రాజేందర్ రెడ్డి కుటుంబానికి మంచి పేరుందని, కాంగ్రెస్ తరఫున పోటీ చేస్తున్న ఝాన్సీ రాజేందర్ రెడ్డి కోడలు యశస్వనిరెడ్డిని గెలిపిం చాలని ప్రియాంక గాంధీ పిలుపునిచ్చారు.





## ప్రజా సేవ మా రక్తంలోనే ఉంది

ప్రజా సేవ తమ రక్తంలోనే ఉందని కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇంఛార్జ్ హనుమాండ్ల ఝాన్సీరెడ్డి అన్నారు. శుక్రవారం తొర్రూరులో జరిగిన కాంగ్రెస్ విజయభేరి సభలో ఆమె మాట్లాడారు. గత 40 ఏళ్లుగా తాము ప్రజా జీవితంలో ఉన్నామని అన్నారు. తమకు రాజకీయంగా సంపాదించుకోవాలని ఎలాంటి ఆశ లేదని, ప్రజా సేవ కోసమే ఎన్నికల యుద్ధంలో పాల్గొంటున్నామని అన్నారు. పౌరసత్వం కారణంతో తనకు టికెట్ రాకుండా ఎర్రబెల్లి దయాకర్ రావు అడ్డుకున్నారని, కానీ తన వారసత్వాన్ని మాత్రం ఆయన అడ్డుకోలేక పోయారని అన్నారు. తన కోడలు యశస్విని రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

- హనుమాండ్ల ఝాన్సీరెడ్డి

## ఒక్క ఛాన్స్ ఇవ్వండి.. మీ రుణం తీర్చుకుంటా



పాలకుర్తి ఎమ్మెల్యేగా తనకు ఒక్క ఛాన్స్ ఇవ్వాలని పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి యశస్విని రెడ్డి అన్నారు. పాలకుర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చేసి ఈప్రాంత ప్రజల రుణం తీర్చుకుంటానని అన్నారు. తొర్రూరులో నిర్వహించిన కాంగ్రెస్ విజయభేరి సభలో ఆమె మాట్లాడుతూ.. గత 30 సంవత్సరాలుగా తన అత్త మామలు హనుమాండ్ల ఝాన్సీ, రాజేందర్ రెడ్డిలు పాలకుర్తి నియోజకవర్గంలో సేవ చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, పేద ప్రజల కోసం ఆసుపత్రులు, కమ్యూనిటీ హాల్స్ వంటి అనేక కార్యక్రమాలు చేపట్టామని అన్నారు. వైద్య సేవల కోసం ప్రజలు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో డాక్టర్ రాజేందర్ రెడ్డి ఉచిత సేవలు అందించారని, ప్రజలకు సేవ చేసేందుకు పదవులు అవసరం లేదని నిరూపించుకున్న కుటుంబం తమదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే బడుగు బలహీన వర్గాల అభివృద్ధి జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించి రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియమ్మ రుణాన్ని తీర్చుకోవాలని అన్నారు. గత 15 సంవత్సరాలుగా ఇక్కడ ఎమ్మెల్యేగా ఉన్న ఎర్రబెల్లి దయాకర్ రావు పెద్దగా చేసిందేమీలేదని అన్నారు. ప్రజా సేవ కోసం తన శేష జీవితాన్ని అంకితం చేద్దామని అనుకున్న ఝాన్సమ్మకు భారత పౌరసత్వం రాకుండా అడ్డుపడిన వ్యక్తి ఎర్రబెల్లి అని మండిపడ్డారు. కానీ తన వారసత్వాన్ని ఎర్రబెల్లి ఆపలేకపోయారన్నారు. రాజకీయాల్లో మార్పు తీసుకురావడానికి ఈప్రాంత బిడ్డగా మీ ముందుకు వచ్చానని, ఎంతో మంది ఆత్మబలిదానాలతో కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో ఉద్యోగ నోటిఫికేషన్లు వేయకుండా యువతను మోసం చేశాడని సీఎం కేసీఆర్ పై విమర్శలు గుప్పించారు. 1200 మంది విద్యార్థులు, ఉద్యమకారులు యువత ఆత్మహత్యలు చేసుకుని సాధించుకున్న రాష్ట్రం కల్వకుంట్ల కుటుంబంలో బందీ అయిందని, పదవులన్నీ ఆకుటుంబానికే పోయాయని అన్నారు. నిధులు, నియామకాల పేరుతో అధికారంలోకి వచ్చిన కేసీఆర్ తన కుటుంబాన్ని మాత్రమే అభివృద్ధి చేసుకున్నాడు తప్ప రాష్ట్రాన్ని అభివృద్ధి చేయలేదన్నారు. ఇచ్చిన హామీల్లో ఏ ఒక్క పథకాన్ని కూడా అమలు పర్చలేదని విమర్శించారు. నియోజకవర్గంలో మంత్రి దయాకర్ రావు బీసీ బంధు, దళిత బంధు, రైతు బీమా పేరుతో మోసం చేశారని అన్నారు. ఈ ఎన్నికల్లో ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, ఈ ఎన్నికల్లో తన విజయం ఖాయమన్నారు. - అభ్యర్థి యశస్విని రెడ్డి

## పాలకుర్తి ప్రజల కోసం మా కుటుంబం అంకితం

పాలకుర్తి నియోజకవర్గ ప్రజల కోసం తమ కుటుంబం అంకితమని హనుమాండ్ల రాజేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం తొర్రూరులో నిర్వహించిన కాంగ్రెస్ విజయభేరి సభలో ఆయన మాట్లాడారు. పేద కుటుంబం నుంచి వచ్చిన తాను కష్టపడి చదివి డాక్టర్ అయ్యాయని అన్నారు. అనంతరం అమెరికా వెళ్లి అక్కడ కష్టపడి పైసా పైసా కూడబెట్టానని, ఈ క్రమంలోనే తన ప్రాంత ప్రజలకు సేవ చేయాలనే తలంపుతో గత 40 ఏళ్లుగా పాలకుర్తి ప్రజల కోసం ఆసుపత్రులు, పాఠశాలలు, వాటర్ ప్లాంట్లతో పాటు ఇతర పనులు చేశానని అన్నారు. పేద విద్యార్థులకు ఉన్నత విద్య కోసం ఆర్థిక సాయం అందించామని గుర్తు చేశారు. తమ సేవలను విస్తృతం చేయడానికే తమ కుటుంబం రాజకీయాల్లోకి వచ్చిందే తప్ప తమకు డబ్బు సంపాదించుకోవాలన్న దురాశ ఏమాత్రం లేదని అన్నారు. యశస్విని రెడ్డిని గెలిపించి తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని కోరారు.

– హనుమాండ్ల రాజేందర్ రెడ్డి













# కేటీఆర్ వయసుకు మించి మాట్లాడుతున్నారు





- బీఆర్ఎస్, బీజేపీ మధ్య మ్యాచ్ ఫిక్సింగ్
- ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు

**విశాలభారతి,హైదరాబాద్:** మల్కాజిగిరి నియోజకవర్గంలో నిర్వహించిన రోడ్ షోలో మంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు తీవ్రస్థాయిలో స్పందించారు. కేటీఆర్ వయస్సుకు మించి మాట్లాడుతున్నారని.. ఇక్కడ మోదీపై విమర్శలు చేసి.. ఢిల్లీకి వెళ్లి ఆయన కాళ్లు పట్టుకుంటారని విమర్శించారు. బీఆర్ఎస్, బీజేపీలు మ్యాచ్ ఫిక్సింగ్ చేసుకున్నాయని ఆరోపించారు. తెలంగాణ ఉద్యమ అమరవీరుల త్యాగం ఫలితంగా రాష్ట్రం ఏర్పడిందని తెలిపారు. కేసీఆర్ ప్రగతి భవన్ నుంచి ఫామ్హౌస్ వెళ్లడానికి సంవత్సరానికి రూ.80 కోట్లు ఖర్చు పెడుతున్నారని మైనంపల్లి ఆరోపించారు. మల్కాజిగిరికి ఎన్నిసార్లు వచ్చారంటూ కేటీఆర్ను.. ఒకప్పుడు హరీశ్రావు ట్రంక్ డబ్బా పట్టుకుని రబ్బరు చెప్పులు ధరించి.. రాజకీయాల్లోకి వచ్చాక ఎన్ని కోట్లు సంపాదించారో చెప్పాలని ప్రశ్నించారు. తన మీద ఐటీ దాడులు చేయమని చెప్పింది ఎవరంటూ మండిపడ్డారు. తాను మెదక్లో పేద ప్రజలకు ఇళ్లు, స్కూలు కట్టించి సామాజిక సేవ చేస్తున్నానని తెలిపారు. దళిత, లంబాడీల భూములు లాక్కున్న చరిత్ర మీదంటూ కేసీఆర్, కేటీఆర్ను దుయ్యబట్టారు. పేపర్ లీకేజీ చేయడం.. కోట్ల డబ్బులు తీసుకొని మంత్రి పదవులు ఇచ్చే సంస్కృతి బీఆర్ఎస్ ప్రభుత్వానిదని మండిపడ్డారు.



# కాంగ్రెస్ లో చేరిన అబ్రహాం

- అలంపూర్ లో అధికార పార్టీకి షాక్
- విజయంపై ధీమాగా ఉన్న సంపత్ కుమార్
- చల్లా తీరుతో విమర్శలు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ ఎమ్మెల్యే డాక్టర్ అబ్రహం కాంగ్రెస్ పార్టీలో చేరారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే టిక్కెట్ ను మొదట ఆయనకే ఖరారు చేశారు. కానీ చివరి క్షణంలో విజయుడు అనే నేతకు బీఫాం ఇచ్చారు. దాంతో అబ్రహాం అసంతృప్తికి గురయ్యారు. ఇప్పుడు టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరి అధికార బీఆర్ఎస్కు షాకిచ్చారు. ఇటీవలే పార్టీలో చేరి ఎమ్మెల్సీగా ఎంపికైన చల్ల వెంకట్రామిరెడ్డి ఆలంపూర్ లో అబ్రహాంకు టిక్కెట్ వద్దని పట్టుబట్టారు. తన ఆధిపత్యాన్ని చాటేందుకు డాక్టర్ అబ్రహంకు బి ఫామ్ దక్కకుండా చేయడమే కాకుండా.. ఆయన వ్యక్తిగత సహాయకుడిగా ఉండే విజయుడికి టికెట్ దక్కించుకున్నారు.

**కేసీఆర్ తీరుతో అసంతృప్తికి గురైన అబ్రహాం**

దీంతో అబ్రహం తీవ్ర నిరాశకు గురయ్యారు. నామినేషన్కు ఒకరోజు ముందు విజయుడికి టికెట్ ప్రకటించడంతో అప్పటికే నియోజకవర్గం వ్యాప్తంగా ఎన్నికల ప్రచారం చేసిన అబ్రహం నిరాశకు గురయ్యారు. మౌనంగా ఉండడం తప్ప రాజకీయంగా నిర్ణయాలు తీసుకోలేని పరిస్థితిలో ఉన్నాను అంటూ ప్రకటించి సంచలనం సృష్టించారు. అప్పటినుండి మౌనంగా ఉన్న అబ్రహం ఇటీవల అలంపూర్లో నిర్వహించిన ముఖ్యమంత్రి కేసీఆర్ సభకు వెళ్ళలేదు.

**రిజర్వుడు నియోజకవర్గంలో పెత్తందార్ల ఆధిపత్యంపై విమర్శలు**

రిజర్వు నియోజకవర్గంలో పెత్తందార్ల ఆధిపత్యం ఏమిటి అని అధిష్టానానికి విజ్ఞప్తి చేసిన ప్రయోజనం లేకపోవడంతో ఆయన తన అనుచరులతో వరుసగా సమాజంలో చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. అబ్రహంకు కాకుంటే టికెట్టు తన కుమారునికి ఇవ్వాలని కోరిన కేంద్రంలో రాష్ట్ర అధికార ప్రతినిధిగా ఉన్న మంద జగన్నాథం డిమాండ్ను కూడా అధిష్టానం పరిగణలోకి తీసుకోలేదు. మంద జగన్నాథం కూడా కాంగ్రెస్ పార్టీలో చేరిపోయారు.

**వివాదాస్పదం అవుతున్నచల్లా వెంకట్రామిరెడ్డి తీరు**

చల్లా వెంకట్రామిరెడ్డి తీరు , అధిష్టానం నిర్ణయంతో విసుగు ఎత్తిన పలువురు ముఖ్యమైన ప్రజాప్రతినిధులు, నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. శుక్రవారం డాక్టర్ అబ్రహం సైతం మాజీ ఎమ్మెల్యేలు సంపత్ కుమార్, కొత్తకోట ప్రకాష్ రెడ్డి తదితరులతో కలిసి హైదరాబాద్ వెళ్లి కాంగ్రెస్ పార్టీలో చేరడంతో అలంపూర్ నియోజకవర్గ అధికార బీఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్ తగిలినట్లయింది. ఇప్పటికే నలుగురు జడ్పీటీసీలు సహా మెజార్టీ బీఆర్ఎస్ నేతలు కాంగ్రెస్ లో చేరిపోయినట్లయింది. ఎన్నికల సమయంలో ఇలా బీఆర్ఎస్ నుంచి నేతలు వచ్చి చేరడంతో.. కాంగ్రెస్ అభ్యర్థి సంపత్ కుమార్ విజయంపై మరింత ధీమాగా ఉన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి మాత్రమే నిరుద్యోగం




- రాజకీయ ఉద్యోగం కోసమే ఆ పార్టీ ఆరాటం
- కాంగ్రెస్ వస్తే ఆర్నెళ్లకో ముఖ్యమంత్రి
- మళ్లీ అధికారంలోకి వస్తే మరింత ఆదుకుంటాం
- ఆటో డ్రైవర్లకు ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తాం
- మంత్రి కేటీఆర్

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** రాష్ట్రంలో నిరుద్యోగం అనేది కాంగ్రెస్ పార్టీలో మాత్రమే ఉందని.. పదవులు లేక నిరుద్యోగం ఎక్కువైందని ఆ పార్టీ వాళ్లు బాధపడుతున్నారని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ వస్తే ఆర్నెళ్లకో ముఖ్యమంత్రి మారడం ఖాయమని, రాష్ట్రానికి పెట్టుబడులు రావడం అసాధ్యం అని మంత్రి కేటీఆర్ అన్నారు. హైదరాబాద్ తెలంగాణ భవన్లో ఏర్పాటు చేసిన రాష్ట్ర ఆటో యూనియన్ సభ్యులతో కేటీఆర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడిన కేటీఆర్.. బీఆర్ఎస్ ప్రగతిని వివరిస్తూనే.. కాంగ్రెస్ పార్టీపై నిప్పులు చెరిగారు. ఆటో కార్మికుల కోసం రాష్ట్ర ప్రభుత్వం అందించిన ప్రగతి ఫలాలను వివరిస్తూనే.. మళ్లీ అధికారంలోకి వస్తే మరింత ఆదుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. ఆటో యూనియన్కు సంబంధించి భవనాన్ని హైదరాబాద్లో కట్టిస్తామని ప్రకటించారు. ఆటో డ్రైవర్లకు ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని మంత్రి తెలిపారు. ప్రతి ఆటో డ్రైవర్కు రెండు పడక గదుల ఇల్లు కట్టిస్తామని.. అదేవిధంగా ఆటోడ్రైవర్లకు గృహలక్ష్మి పథకం వర్తింప చేస్తామని మంత్రి స్పష్టం చేశారు.

అభివృద్ధి పథంలో కొత్తపుంతలు తొక్కుతూ.. తెలంగాణ రాష్ట్రం దేశానికే తలమానికంగా నిలిచిందన్న మంత్రి కేటీఆర్.. మార్పు కావాలని కొంత మంది నాయకులు ఇక్కడ మాట్లాడటం చూస్తుంటే హాస్యాస్పదంగా ఉందన్నారు. 58 ఏళ్లు కొట్లాడి తెచ్చుకున్నది మార్పు కావాలనే అని చురకలు అంటించారు. 2014లో వచ్చిన మార్పుతోనే తెలంగాణ అభివృద్ధి జరిగిందన్నారు. కళ్ల ముందు హైదరాబాద్, ఖమ్మం, నల్గొండ, నిజామాబాద్, వరంగల్, మహబూబ్నగర్ ఇలా అన్ని పట్టణాలు ఎంతో మార్పు చెందాయన్నారు. కాంగ్రెస్ వస్తే ఆర్నెళ్లకో ముఖ్యమంత్రి మారడం ఖాయం. రాష్ట్రానికి పెట్టుబడులు రావడం అసాధ్యం. పదేళ్లలో రాష్ట్రం అన్ని రంగాల్లో పురోగతి సాధించింది. 1.6 లక్షల ఉద్యోగాలు దేశంలో ఎక్కడైనా ఇచ్చి ఉంటే.. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చూపించాలి. రాష్ట్రమంతటా మార్పు కనిపిస్తోంది కానీ.. ప్రతిపక్ష నాయకులకు కనిపించడం లేదన్నారు. పల్లెలు మారాయి.. పట్టణాలు మారాయి.. ఇంకేం మార్పు కావాలని మంత్రి ప్రశ్నించారు. అంతటా మార్పు కనిపిస్తోన్నా.. ఆ మార్పు కాంగ్రెస్కు మాత్రం కనపడటం లేదని విమర్శించారు. పదేళ్లలో 1.6 లక్షల ఉద్యోగాలు దేశంలో ఎక్కడైనా ఇచ్చి ఉంటే.. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చూపించాలని మంత్రి అన్నారు. ఉదయ్పూర్ డిక్లరేషన్కు కట్టుబడని కాంగ్రెస్ పార్టీ ఇచ్చే మాటలు నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరని కేటీఆర్ తెలిపారు. హస్తం పార్టీ ఊకదంపుడు ఉపన్యాసాలు చుస్తుంటే హంతకుడే సంతాపం చెప్పినట్లు ఉందని మంత్రి ఎద్దేవా చేశారు. ఆటో డ్రైవర్లకు రవాణా పన్ను రద్దు చేసిన ఘనత కేసీఆర్దేనని, 5 లక్షల బీమా సైతం కల్పించారని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. ఆటో కార్మికుల కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నో చేసిందని.. మళ్లీ అధికారంలోకి రాగానే ఆటో కార్మికులను మరింత ఆదుకుంటామని కేటీఆర్ స్పష్టం చేశారు.

# మహేశ్వరంలో గెలుపు కాంగ్రెస్ దే!

- నియోజకవర్గంలో పెరిగిన 'కేఎల్ఆర్' గ్రాఫ్
- ఏకతాటిపైకి 'హస్తం' క్యాడర్.. జోరుగా ప్రచారం
- ఇంటింటి ప్రచారంలో కేఎల్ఆర్ కు ప్రజల బ్రహ్మరథం
- మహేశ్వరం నియోజకవర్గం అభివృద్ధి బాధ్యత నాదే..
- నియోజకవర్గ అభివృద్ధిని పట్టించుకోని సబితా ఇంద్రారెడ్డి
- దళితులు, బహుజనులు, మైనారిటీలు అంతా మనవెంట..
- గెలుపుపై ధీమా వ్యక్తం చేస్తున్న కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి



**జోరుగా ప్రచారం.. క్యాడర్ లో జోష్**

మరోపక్క కేఎల్ఆర్ ప్రచారంలో దూసుకుపోతున్నారు. ప్రజలతో మమేకమవుతూ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీ లను ప్రజలలోకి తీసుకువెళుతున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ గాలి విపరీతంగా వీస్తోందని, ఇది చూసి తట్టుకోలేక బిఆర్ఎస్, భాజపాలు కాంగ్రెస్ పార్టీ పై అసత్య ఆరోపణలు చేస్తున్నారని ఎండగడుతున్నారు. హస్తం పార్టీ సృష్టించే సునామీలో బిఆర్ఎస్, బీజేపీలు కొట్టుకుపోవడం ఖాయమని చెబుతున్నారు. మహేశ్వరం నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా రెప రెపలాడటం ఖాయమని కాంగ్రెస్ వర్గాలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. బీఆర్ఎస్ హయాంలో మహేశ్వరం లో అభివృద్ధి జాడ కనిపించడం లేదని, నియోజకవర్గంలో అభివృద్ధిని సబితమ్మ నిర్లక్ష్యం చేశారన్న అభిప్రాయం ప్రజల్లో బలంగా ఉంది.

**విశాల భారతి, స్టేట్బ్యూరో:**

ఈ నెల 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికలలో మహేశ్వరంలో కాంగ్రెస్ ఘనవిజయం సాధించడం ఖాయంగా కనిపిస్తోంది. తెలంగాణ ఇచ్చిన సోనియమ్మకు పుట్టినరోజు కానుకగా అందించేందుకు నియోజకవర్గ ప్రజలు సిద్ధంగా ఉన్నట్లు మాజీ ఎమ్మెల్యే, మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి ప్రచార సరళిని, ప్రజల్లో ఆయనకు వస్తున్న మద్దతును బట్టి తెలుస్తోంది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుతీరుతుందని ప్రజలు అంతా భావిస్తున్నారు. మహేశ్వరం అభివృద్ధి బాధ్యత తనదేనని ప్రచారంలో కేఎల్ఆర్ చెబుతున్న మాటలను ప్రజలను ఆలోచింపజేసేలా చేస్తున్నాయి. గతంలో కూడా దళితులు బలహీన వర్గాల అభివృద్ధికి శాసనసభలో గళం విప్పానని గుర్తు చేస్తున్నారు.

**సబితకు గుణపాఠం తప్పదా?**

బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యంతో రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ గ్రాఫ్ పెరిగింది. ముఖ్యంగా బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల నుంచి కాంగ్రెస్ లో భారీగా చేరికలతో హస్తం పార్టీ బల నిరూపణకు సిద్ధంగా ఉంది. సదా బడుగు బలహీన వర్గాలకు హస్తం చేయూతనందిస్తుందని కాంగ్రెస్ అభ్యర్థి లక్ష్మారెడ్డి చెబుతున్నారు. పార్టీలో నాయకులు, కార్యకర్తలు ఏకతాటిపైకి వచ్చి తన గెలుపే లక్ష్యంగా ముందుకెలుతున్నారు. మహేశ్వరం నియోజకవర్గాన్ని అధోగతి పాలు చేసిన సబితమ్మ ను చిత్తు చిత్తుగా ఓడించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు. గతంలో కాంగ్రెస్ జెండాపై గెలిచి కారు ఎక్కిన సబితకు ఈసారి గుణపాఠం చేప్పేందుకు సిద్ధంగా ఉన్నట్లు నియోజకవర్గ ప్రజలు చెబుతున్నారు.

**ప్రజలను వంచించిన సబితమ్మ**

కాంగ్రెస్ పార్టీ తరపున అభివృద్ధి నెపంతో గెలిపించిన పార్టీని, ప్రజలను ఓడించి స్వలాభం కోసం మంత్రి



పదవి కోసం కేసీఆర్ పంచన చేరిన సబితమ్మ సాక్షాత్తు విద్యాశాఖ మంత్రి అయి ఉండి నియోజకవర్గంలో విద్యకు విద్యార్థినీ, విద్యార్థులకు, ఏలాంటి సదుపాయాలు కల్పించలేదని సరిపడా నిధులను మంజూరు చేయలేకపోయారని, యువతకు, మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించలేదని కేఎల్ఆర్ తన ప్రచారంలో ఎండగడుతున్నారు. తాను గెలిచిన పిదప అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తానని చెబుతున్నారు. అభివృద్ధిపై, ప్రజా సమస్యలపై తనకు పూర్తి అవగాహన ఉందని, నియోజకవర్గం పరిధిలో తనకు అనుబంధం ఉందంటున్నారు.

**కాంగ్రెస్ కే బీసీలు, మైనారిటీల మద్దతు**

మరోవైపు బీసీ సాధికారత కాంగ్రెస్ తోనే సాధ్యమని బీసీలందరూ కాంగ్రెస్ వెంటే ఉన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ సహాయంతో నియోజకవర్గంలో అభివృద్ధి



సాధ్యమవుతుందని అభిప్రాయపడుతున్నారు. ఇదిలా ఉండగా తనకు పదవులు ముఖ్యం కాదని సదా ప్రజలలో ఉండే సాధారణ వ్యక్తినని సమాజ శ్రేయస్సుకై కేఎల్ఆర్ ట్రస్టుతో అన్ని వర్గాలకూ అండగా నిలిచి భరోసా అందిస్తున్నానని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అవినీతిలో కూరుకుపోయిందని విమర్శించారు. నియోజకవర్గంలో సబితమ్మ అక్రమార్కులకు అండగా నిలిచారని, ఆమె కొడుకు, అనుచరులు అక్రమ దందాలు, భూకబ్జాలతో అమాయకులను భయపెడుతున్నారని పేర్కొన్నారు. నియోజవర్గంలో ఉన్న మైనారిటీలతో కాంగ్రెస్ కు బలమైన అనుబంధం ఉందని, దాంతో గతంలో సబిత గెలిచారు. ఈసారి మైనారిటీల మద్దతు తనకే ఉంటుందని కాంగ్రెస్ అభ్యర్థి కేఎల్ఆర్ ధీమాగా ఉన్నారు. దాంతో సులువుగా విజయం సాధిస్తానన్న నమ్మకం ఉందన్నారు.

**భారీ మెజార్టీతో గెలిపించాలి**

బీఆర్ఎస్ పాలనలో రైతుల, నిరుద్యోగుల బలవన్మరణానికి కారణమైన కెసిఆర్ ప్రభుత్వాన్ని గద్దె దించాలని కాంగ్రెస్ పార్టీ నేతలు కోరుతున్నారు. మహేశ్వరం నియోజకవర్గంలో నామమాత్రంగా కార్పొరేషన్, మున్సిపాలిటీలను ఏర్పాటు చేసి నిధులు విడుదల చేయకుండా అభివృద్ధికి దూరం చేశారన్న అపవాదు సబితపై ఉంది. అభివృద్ధి అవకాశాలు కల్పించకుండా కేవలం ముఠాలను రౌడీయిజాన్ని పెంచి పోషించింది బి.ఆర్.ఎస్ అని, వచ్చే ఎన్నికలలో హస్తం గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించి, కారు గుర్తుకు బుద్ధి చెప్పాలని కేఎల్ఆర్ తన ప్రచారంలో ప్రజలను కోరుతున్నారు. రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీ లతో అన్ని వర్గాలను ఆదుకుని, రాష్ట్రంలో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తుందని చెబుతున్నారు.






# జగ్గారెడ్డి సీఎం కాదు..ఎమ్మెల్యేగా కూడా గెలవరు

- జానారెడ్డి పోటీ చేయట్లదు కానీ, సీఎం అవుతా అంటున్నారు
- మంత్రి హరీశ్రావు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** బీఆర్ఎస్ హయాంలో కర్ఫ్యూలేని తెలంగాణ చూస్తున్నామని మంత్రి హరీశ్రావు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం సంగారెడ్డిలో ముస్లిం మైనారిటీల సమావేశంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీశ్రావు మాట్లాడుతూ.. సంగారెడ్డి భారాస అభ్యర్థి చింతా ప్రభాకర్ను ఆశీర్వదించడానికి వచ్చిన ముస్లిం సోదరులకు ధన్యవాదాలు తెలిపారు. 'మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలు ఏర్పాటు చేశాం. షాదీముబారక్ పథకం అమలు చేస్తోంది తెలంగాణ ప్రభుత్వం. సదాశివపేటలో కబరిస్తాన్ కోసం 5 ఎకరాలు ఇచ్చాం. మైనారిటీ విద్యార్థులకు పోషకాహారం అందిస్తున్నాం. 17వేల మంది ఇమామ్లకు రూ.5వేల చొప్పున గౌరవ వేతనం ఇస్తున్నాం. ఓడినా చింతా ప్రభాకర్ సంగారెడ్డి ప్రజల మధ్యలోనే ఉన్నారు. సీఎం కేసీఆర్ సంగారెడ్డికి మెడికల్ కాలేజీ, నర్సింగ్ కాలేజీ ఇచ్చారు. రూ. 2 కోట్లతో సంగారెడ్డి, సదాశివపేటలో మైనారిటీలకు షాదీఖానా నిర్మిస్తాం. జగ్గారెడ్డి సీఎం అవుతా అంటున్నారు.. ఆయన ఎమ్మెల్యేగా కూడా గెలవరు. జానారెడ్డి ఎమ్మెల్యేగా పోటీ చేయట్లదు కానీ, సీఎం అవుతా అంటున్నారు. కాంగ్రెస్ పార్టీలో 10మంది సీఎంలు ఉన్నారు' అని హరీశ్రావు ఎద్దేవా చేశారు.



# విభజన రాజకీయాలకు కేరాఫ్ కేసీఆర్

- టీఆర్ఎస్, బీఆర్ఎస్ గా మారినా బ్రాండ్ మారదు
- తలసరి ఆదాయం సరే.. అప్పు సంగతేంది?
- రూ.5 లక్షల కోట్ల అప్పుల్లో తెలంగాణ రాష్ట్రం
- పాతబస్తీ నుంచి మహిళలను పంపుతున్నరు..
- కేంద్ర మంత్రి మీనాక్షి లేఖి ఫైర్

**విశాల భారతి, స్టేట్బ్యూరో:** హిందుగాళ్లు.., బొందుగాళ్లు.. అని విమర్శించి విభజన రాజకీయాలు చేస్తున్నది ముఖ్యమంత్రి కేసీఆర్, ఓవైసీ మాత్రమేనని కేంద్ర మంత్రి మీనాక్షి లేఖి ఘాటు వ్యాఖ్యలు చేశారు. ప్రధాని మోడీ సబ్ కా సాత్.., సబ్ కా వికాస్.. అంటూ అందరినీ కలుపుకుని వెళ్తున్నారన్నారు. సోమాజిగూడ బీజేపీ మీడియా సెంటర్ లో శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు.



మైనారిటీలకు రిజర్వేషన్లు ఎవరు ఇస్తున్నారని ఆమె ప్రశ్నించారు. టీఆర్ఎస్ పేరు బీఆర్ఎస్ గా మారినంత మాత్రాన దాని బ్రాండ్ ఏమీ మారదని ఆమె చురకలంటించారు. తెలంగాణ ప్రభుత్వం రూ.5 లక్షల కోట్ల అప్పు చేసిందని, రాష్ట్రాన్ని అప్పులకుప్పగా మార్చిందని ఆమె ఆగ్రహం వ్యక్తంచేశారు. మంత్రి కేటీఆర్ తలసరి ఆదాయం గురించి మాట్లాడుతున్నారని, మరి అప్పు సంగతి ఏంటని ఆమె ప్రశ్నించారు. పాతబస్తీ నుంచి కొంతమంది మహిళల తరలింపునకు పాల్పడుతున్నారని, అమాయక మహిళలను ఉద్యోగాలు, ఉపాధి పేరుతో మోసగిస్తూ విదేశాలకు తరలిస్తున్నారని ఆమె విమర్శలు చేశారు. తప్పుడు వీసా పత్రాలు సృష్టిస్తూ కొంతమంది ట్రావెలింగ్ ఏజెంట్లు ఈ అక్రమాలకు పాల్పడుతుండడం ఆందోళనకరమని ధ్వజమెత్తారు. మోసగాళ్లను కట్టడి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం గట్టి చర్యలు చేపట్టిందన్నారు. ఫలితంగా మహిళల అక్రమ తరలింపు తగ్గిందని మీనాక్షి లేఖి వెల్లడించారు. మహిళల తరలించే అక్రమార్కులకు కొన్ని రాజకీయ పార్టీలు వెన్ను దన్నుగా నిలబడడం సిగ్గుచేటని ఆమె విరుచుకుపడ్డారు. ముఖ్యమంత్రి కేసీఆర్, ఓవైసీకి తెలంగాణ ప్రజలు ఈ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతారని ఆమె పేర్కొన్నారు.



# ఈడీపై లీగల్గా ఫైట్ చేస్తా

**విశాలభారతి,మంచిర్యాల:** ఈడీపై లీగల్గా ఫైట్ చేస్తానని చెన్నూరు కాంగ్రెస్ అభ్యర్థి, మాజీ ఎంపీ వివేక్ వెంకటస్వామి వ్యాఖ్యానించారు. శుక్రవారం నాడు ఆయన మీడయాతో మాట్లాడుతూ...''సోదాల తర్వా ఈడీ అధికారులు తప్పుడు ప్రకటన ఇచ్చారు. నేను లీగల్గా బిజినెస్ చేస్తున్నాను. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే కరెంట్ ఉండదని సీఎం అంటున్నారు. 2004లోనే ఉచిత కరెంట్ ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదే. కేసీఆర్ ఓటమి భయంతో మాట్లాడుతున్నారు. 85 ప్లస్ సీట్లతో కాంగ్రెస్ గెలుస్తుంది.బీఆర్ఎస్పార్టీ ఈ ఎన్నికల్లో కేవలం 20 సీట్లు గెలుస్తుంది. భూ స్వాములకు రైతుబంధు ఎందుకు ఇస్తున్నారు. కౌలు రైతులకు కాంగ్రెస్ అండగా ఉంటుంది'' అని వివేక్ వెంకటస్వామి పేర్కొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
GENERAL NEWS
జనరల్ న్యూస్
www.vishalabharati.com
epaper:vishalabharati.com
vishalabharathi Telugu Daily
5
శనివారం, 25.11.2023
హైదరాబాద్

# కేసీఆర్‌ది.. హిరణ్యకశ్యపుడి స్వభావం

- ఆయనది అప్రజాస్వామిక మనస్తత్వం
- అపాయింట్‌మెంట్ఇవ్వలేని ఇరుకైన ఆలోచన
- వచ్చే ఎన్నికల్లో ప్రజలే బుద్ధిచెబుతారు
- బీజేపీ స్టేట్‌చీఫ్, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి
- సీఎం కేసీఆర్ కు బహిరంగ లేఖ



**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:** ముఖ్యమంత్రి కేసీఆర్ ది అప్రజాస్వామిక మనస్తత్వమని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విమర్శలు చేశారు. ఉద్యమనాయకుడిగా చెలామణి అయిన ఆయన 2014లో అధికారంలోకి వచ్చాక ఎవరి మాటా వినడు అన్నట్లుగా తయారయ్యారని శుక్రవారం ముఖ్యమంత్రి కేసీఆర్ కు రాసిన బహిరంగ లేఖలో కిషన్ రెడ్డి మండిపడ్డారు. ఉద్యమకాలంలో అన్ని పార్టీల గడపలు తొక్కిన ఆయన.. అధికారంలోకి వచ్చాక ఆ పార్టీల అస్తిత్వాలను తొక్కేసేలా వ్యవహరిస్తున్నారని ఫైరయ్యారు. కేసీఆర్ మనస్తత్వం వెనక అహంకారం ఉందని, నియంతృత్వ ధోరణికి నిదర్శనంగా మారిందన్నారు. అంతా తానే అన్న హిరణ్యకశ్యపుడి స్వభావం కేసీఆర్ ది అని కిషన్ రెడ్డి బహిరంగ లేఖలో పేర్కొన్నారు. ప్రజాసమస్యల గుండె చప్పుడుకు, తెలంగాణ గొంతుకకు, భావస్వేచ్ఛకు వేదికైన ధర్నాచౌక్‌ను ఎత్తేశారని విరుచుకుపడ్డారు. ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉండాల్సిన సీఎంను ఎప్పుడు? ఎక్కడ? ఎలా? కలవాలో తెలియక జనం, వారు ఎన్నుకున్న ప్రజాప్రతినిధులు అయోమయంలో ఉన్నారని పేర్కొన్నారు. పదేళ్లుగా.. అవినీతి, అక్రమాలు చేస్తూ ప్రజలను ఇబ్బందులు పెట్టారని, కుంభకోణాలు? దౌర్జన్యాలు చేస్తూ బంగారు తెలంగాణ అంటూ పాలన కొనసాగిస్తున్నారని కిషన్ రెడ్డి ఎద్దేవాచేశారు. యాదాద్రి దేవాలయ రాతిస్తంభాలపై ఫొటో చెక్కించుకునేలా ఆయన నియంతృత్వ మనస్తత్వం ఉందని కిషన్ రెడ్డి చురకలంటించారు. ప్రజాగ్రహానికి లొంగి వాటిని తొలగించారని, లేదంటే.. ఆగమశాస్త్రపు చిత్రాలు కాకుండా ఆలయాల్లో ఆయన చిత్రాలు ఉండేవని పేర్కొన్నారు. స్పీకర్ దగ్గర జరిగే బీఏసీ(బిజినెస్ అడ్వయిజరీ కమిటీ) సమావేశంలో తప్ప అఖిలపక్షం నేతల ముఖాలు కూడా చూడటం కూడా ఆయనకు ఇష్టముండదని తెలిపారు. ఎవరికీ అపాయింట్‌మెంట్ ఇవ్వనంత ఇరుకైన ఆలోచన కేసీఆర్ ది అని విమర్శించారు. ఇలాంటి వ్యక్తి, పార్టీకి రానున్న ఎన్నికల్లో ప్రజలు సరైన బుద్ధి చెబుతారని కిషన్ రెడ్డి లేఖలో పేర్కొన్నారు.

# డీప్ ఫేక్ కుట్రకు కాంగ్రెస్ రెడీ

- త్వరలోనే వీడియోలు వచ్చే చాన్స్
- బీఆర్ఎస్ లీడర్లు జాగ్రత్తగా ఉండండి
- ఐటీ మంత్రి కేటీఆర్

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** తెలంగాణ ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఎన్నికల ప్రచారం ఊపందుకుంది. ఆయా పార్టీల నేతలు ప్రజల్లోకి తమ మేనిఫెస్టో, హామీలను విస్తృతంగా తీసుకెళ్తున్నారు. అలాగే, ప్రత్యర్థి పార్టీలపైనా విమర్శనాస్త్రాలు సంధిస్తున్నారు. రోడ్ షోలు, బహిరంగ సభలు, ర్యాలీలు, కార్నర్ మీటింగ్స్ వంటి వాటి ద్వారానే కాకుండా సోషల్ మీడియాను సైతం విస్తృతంగా వినియోగిస్తున్నారు. అధికార, ప్రతిపక్ష అగ్ర నేతల మధ్య 'ఆరోపణలు, ప్రత్యారోపణల' జోరు కనిపిస్తోంది. ఈ క్రమంలో మంత్రి కేటీఆర్ బీఆర్ఎస్ శ్రేణులు, అభిమానులు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఓటమి అంచున ఉన్న కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్ పార్టీపై డీప్ ఫేక్ వీడియోలు రావొచ్చని చెప్పారు. 'ఎన్నికలకు కొద్ది రోజుల సమయమే ఉంది. స్కామ్ గ్రెస్ స్కామర్ల నుంచి రానున్న 4, 5 రోజుల్లో అనేక తప్పుడు/డీప్ ఫేక్ వీడియోలు రావొచ్చు. ఎవరో మోసపూరిత వలలో చిక్కుకోవద్దు. ఫేక్ వార్తలు ప్రచారం చేసే అవకాశం ఉంది. బీఆర్ఎస్ సైనికులు అప్రమత్తంగా ఉండాలి.

# పార్టీ మారినోళ్లను తరిమికొట్టండి

- ఆ 12 మందిని ఓడగొట్టండి
- అసెంబ్లీ గేటు కూడా తాకనివ్వొద్దు
- కేసీఆర్ ఫామ్ హౌస్ చుట్టూ రిజర్వాయర్లే
- నల్లగొండకు నీళ్లేవి?
- నకిరేకల్ బహిరంగసభలో రేవంత్ రెడ్డి





**విశాలభారతి, తెలంగాణ బ్యూరో:** పార్టీ మారిన ఎమ్మెల్యేలను తరిమి కొట్టాలని.. కాంగ్రెస్ పార్టీ గుర్తు మీద గెలిచి బీఆర్ఎస్ లో చేరిన 12 మందిని అసెంబ్లీ గేటు కూడా దాటనివ్వొద్దని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఎన్ని అక్రమ కేసులు పెట్టినా భయపడకుండా నల్గొండ జిల్లాలో కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీని కాపాడుకున్నారని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అభినందించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం నల్గొండ జిల్లా నకిరేకల్‌లో నిర్వహించిన సభలో రేవంత్‌రెడ్డి పాల్గొని ప్రసంగించారు.

"సాయుధ పోరాటానికి నాయకత్వం వహించిన గడ్డ నల్గొండ. రజాకార్ల నుంచి ప్రజలకు విముక్తి కల్పించింది నల్గొండ వీరులు. తెలంగాణ కోసం కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మంత్రి పదవి వదులుకున్నారు. కొందరు కాంగ్రెస్ నుంచి గెలిచి దొరల గడీల వద్ద కాపలా కాస్తున్నారు. పార్టీ ఫిరాయించిన 12 మందిని మళ్లీ అసెంబ్లీ గేటు కూడా తాకనీయొద్దు. కాంగ్రెస్ కార్యకర్తలను మోసం చేసిన వారికి తగిన బుద్ధి చెప్పాలి. ఇసుక మీద ఎవరైనా పిల్లర్లు, ప్రాజెక్టులు నిర్మిస్తారా? రూ.లక్షన్నర కోట్లతో నిర్మించిన ప్రాజెక్టు మూడేళ్లకే కుంగుతుందా? నల్గొండకు నీరు ఇచ్చే ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టును ఈ ప్రభుత్వం పట్టించుకోలేదు. నల్గొండకు నీరు ఇచ్చే 10 కిలోమీటర్ల టన్నెల్ పదేళ్లుగా ఎందుకు పూర్తి కాలేదు? తన ఫామ్‌హౌస్ చుట్టూ రిజర్వాయర్లు కట్టుకున్న కేసీఆర్ నల్గొండకు నీరు ఎందుకు ఇవ్వలేదు" అని రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. నకిరేకల్ కాంగ్రెస్ అభ్యర్థి వేముల వీరేశంను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర శాసనమండలి మాజీ డిప్యూటీ చైర్మన్ నేతి విద్యాసాగర్, బిసి ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పూజర్ల శంభయ్య, జిల్లా అధ్యక్షులు శంకర్ నాయక్, అధికార ప్రతినిధులు అద్దంకి దయాకర్, చమాల కిరణ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర నాయకులు దుబ్బాక నర్సింహారెడ్డి, చనగాని దయాకర్, పటేల్ రమేష్ రెడ్డి, దైద రవిందర్, కొండేటి మల్లయ్య, చామల శ్రీనివాస్, చిట్యాల మున్సిపాలిటీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, ఎంపీపీ లు బచ్చుపల్లి శ్రీదేవి గంగాధర్ రావు, పెరుమాండ్ల శేఖర్, మండల అధ్యక్షులు బత్తుల ఊశయ్య, గుడిపాటి లక్ష్మీనరసింహ, కౌన్సిలర్లు, సర్పంచులు, యంపిటిసిలు, మండల పార్టీ అధ్యక్షులు, నాయకులు ,కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ కి ఓటు వేస్తే మళ్ళీ పాత రోజులకు ఓటు వేసినట్లే

- ప్రతి ఇంటికి తెలంగాణ సంక్షేమ పథకాలు
- కోదాడ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మల్లయ్య యాదవ్



**కోదాడ విశాల భారతి:** కోదాడ పట్టణంలో పలు వార్డులలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ పట్టణ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధుల, మిత్రపక్షాల నాయకులు, మహిళలు, యువకులతో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. వార్డులోని ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పట్టణ ప్రజలు కోదాడ అభివృద్ధికే మా ఓటు అనే నినాదంతో ముందుకు సాగుతున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి బొల్లం మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ మనసున్న మహారాజు అన్నారు. పేదల సంక్షేమమే లక్ష్యంగా పథకాలు అమలు చేస్తున్నారని చెప్పారు. ఆసరా పెన్షన్లను పెంచుతున్నారని, వికలాంగులకు ఇచ్చే పెన్షన్లు, రైతుబంధు కింద ఇచ్చే నిధులు పెంచాతామని ఎన్నికల మ్యానిఫెస్టో లో పెట్టారని చెప్పారు. 400 రూపాయలకే గ్యాస్ ఇవ్వనున్నట్లు ప్రకటించారు. మన సమస్యలు మనమైతెనే పరిష్కరించు కోగలుగుతాం మన కారు గుర్తుకు ఓటేసి మన కేసిఆర్ ని గెలిపించుకొని మరింత అభివృద్ధి చేసుకుందామని అన్నారు. మరోసారి ఆశీర్వదించి గెలిపిస్తే కెసిఆర్, కేటీఆర్ ల సహకారంతో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తానని అన్నారు. ఒక్కసారి అవకాశం కోసం కాంగ్రెస్ పార్టీ అధికారం కోసం ఆపద మొక్కులు మొక్కుతోంది, తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పది అవకాశాలు ఇచ్చారు. కానీ వారు పదవులను అనుభవించారు తప్ప ప్రజలకు చేసింది ఏమీ లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే మళ్ళీ పాత రోజులకు ఓటు వేసినట్లే అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాలలో రైతుబంధు, ఉచిత కరెంటు, నీళ్లు వస్తలేవు, రైతుబీమా, ఆడపిల్లల పెళ్లి చేసుకుంటు కల్యాణలక్ష్మి, వృద్ధులకు ఆసరా పింఛన్లు లాంటి సంక్షేమ పథకాలు అమలు కావటం లేదని అన్నారు. మన తెలంగాణలో మాత్రమే ఇలాంటి సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని అది ఒక బిఆర్ఎస్ ప్రభుత్వం ద్వారానే సాధ్యమవుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎందుకు ఇవ్వడం లేదు కాంగ్రెస్ పార్టీ నాయకులు చెప్పాలని ఆయన అన్నారు. ప్రస్తుతం కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు కాకపోవడం తో రైతులు, ప్రజలు తిరగబడి రోడ్డు ఎక్కుతున్న పరిస్థితి కర్ణాటక లో కనిపిస్తుంది అని అన్నారు. ఇప్పుడు తెలంగాణలో ఎలక్షన్లు ఉన్న నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ డిక్లరేషన్ ప్రకటించింది ఆపద మొక్కులు మొక్కుతున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా సంక్షేమ కోసం పనిచేసే టీఆర్ఎస్ పార్టీకి ఓట్లు వేసి గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ వనపర్తి శిరీష లక్ష్మీనారాయణ, వైస్ చైర్మన్ వెంపటి పద్మా మధుసూదన్, టౌన్ పట్టా అధ్యక్షులు చందు నాగేశ్వరరావు, పట్టణ నాయకులు, ఆయా వార్డుల కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, పార్టీ ఇన్చార్జిలు, తదితరులు పాల్గొన్నారు.



# పిల్లుట్ల రఘుకు ఘన స్వాగతం పలికిన ప్రజానీకం

- ఎండిన సెలకలకు నీటిని, మండిన కడుపులకు అన్నాన్ని పెట్టేవాడే మీ రఘున్న
- నియోజకవర్గంలో బీఆర్ఎస్,కాంగ్రెస్ పార్టీలు భూకబ్జాల పార్టీలు



**హుజూర్ నగర్ విశాల భారతి:** హుజూర్ నగర్ నియోజకవర్గ పరిధిలోని మేళ్లచెరువు మండలంలో పలు ప్రాంతాలలో ఎఐఎఫ్ బి పార్టీ సింహం గుర్తు ఎమ్మెల్యే అభ్యర్థి పిల్లుట్ల ప్రచారాన్ని ఆశేషజానవాహినితో రేవూరి ప్రజలు ఘన స్వాగతం పలికారు. మహిళలు కూడా అధిక సంఖ్యలో పాల్గొని తమ ఓటు సింహం గుర్తుకు వేసి రఘును ఎమ్మెల్యేగా గెలిపించుకుంటామని అన్నారు. జోరు వానలో కూడా ఆగని ప్రచారంతో, ఉత్తేజ నిండిన ఉత్సాహంతో సింహం గుర్తుపై ఎమ్మెల్యే గెలుపుని ఎవరు ఆపలేరని రేవురు ప్రజలు అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి పిల్లుట్ల రఘు మాట్లాడుతూ నియోజకవర్గ మండలాలు తనవైపే, మండలాల్లో పల్లెలన్ని తనవైపే ఉన్నాయని తన లాంటి ప్రజా సేవకుడే ఎమ్మెల్యేగా కావాలని నియోజకవర్గ మొత్తం కోరుకుంటుందని కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలకు కాలం చెల్లిపోయిందని అన్నారు. రైతులను కరెంటు, సాగునీటి కష్టాలు లేకుండా చూసుకుంటానని, ఊరిలో ఏ సమస్య వచ్చినా దానికి పరిష్కారం చూపిస్తానని, అన్ని కులాల మతాల పండగలకు ఆర్థిక సాయం అందిస్తానని అన్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలకు దీటుగా మేనిఫెస్టో ఉంచానని విద్యా వైద్య ఆర్థికంగా, నిరుద్యోగులకు కోచింగ్లు ఇప్పిస్తూ, ప్రతి గ్రామంలో ఉన్న పేదలకు సొంతంగా 10 ఇండ్లను నిర్మిస్తానని, పండగలను ప్రజలందరూ కలిసి చేసుకునేలా తన మార్కు ఉంటుందని, అన్నదానాలకు ఆర్థిక సాయం అందిస్తానని. నూతన దేవాలయాలకు, పాఠశాలలకు సాయం అందిస్తామన్నారు. మొన్న వచ్చిన ఎస్ఐ కానిస్టేబుల్ ఫలితాలలో ముగ్గురు యస్ఐ లు, 40 మంది కానిస్టేబుల్ గా ఎంపికైనరు అన్నారు. రాబోయేది రఘున్న రాజ్యమని ప్రజలే పాలకులు అని అన్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రజా ఓట్లను దుర్వినియోగం చేసి, అవినీతికి అక్రమాలకు, భూ కబ్జాలకు పాల్పడుతున్నారని, పేదవాళ్ల ఇళ్లను కూల్చి వారు మాత్రం ఇంద్రభవనం లాంటి ఇళ్లలో సకల సౌకర్యాలు పొందుతున్నారని అన్నారు. సీనియర్ నాయకుడు 800 ఎకరాలు కబ్జాలు చేశారని ఆరోపణలు ఉన్నాయని అన్నారు. మెళ్లచెరువు మండల ప్రాంతం సిమెంట్ ఫ్యాక్టరీలు అధికంగా ఉండడం వలన తాను ఎమ్మెల్యేగా గెలిచాక స్థానిక యువతకు ఫ్యాక్టరీలు ఉద్యోగాలపరంగా ప్రాధాన్యత ఇస్తానన్నారు. రైతులు పత్తి మిరపలకు గిట్టుబాటు ధర కల్పించే బాధ్యత తనదే అన్నాడు. అకాల వర్షం చేత ఎవరైనా రైతులు నష్టపోతే వెంటనే సహాయాలు అందిస్తామన్నారు. పెళ్లి కానుకలు, దశదిన కర్మలకు ఆర్థికచేయుతలు అందిస్తామన్నారు. గత మూడు సంవత్సరాల కాలంలో ప్రజలకు ఎన్నో గొప్ప సేవా కార్యక్రమాలు నియోజవర్గ వ్యాప్తంగా నిర్వహించామన్నారు. తన ప్రజా ఆదరణను చూసి కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలకు గుండెల్లో భయం పట్టుకుందని అన్నారు. తన గెలుపును తట్టుకోవడానికి పార్టీలు నాయకులను కొనుక్కునే ప్రయత్నాలు, పార్టీల కండువాలు కప్పే ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. పార్టీలన్నీ కుమ్మక్కైన సింగిల్ గా సింహం గుర్తుతో ఎమ్మెల్యే గెలుపును ఎవరు ఆపలేరు అన్నారు.ఏదేమైనా అందరి దేవుళ్ళ దీవెనలతో, ప్రజల ఆదరాభిమానాలతో తన ఎమ్మెల్యే గెలుపు ఖాయమని, ప్రజలు కూడా మంచి ఏదో చెడేదో ఆలోచించి మంచి వైపు నిలబడే నిర్ణయం తీసుకోని సింహం గుర్తుకే ఓటేసి తనని ఎమ్మెల్యేగా గెలిపించాలని అన్నారు. తన గెలుపు ప్రజా గెలుపుగా హుజూర్నగర్ నియోజకవర్గం చరిత్ర సృష్టిస్తుందని పిల్లుట్ల రఘు అన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో గ్రామస్తులు, ఎఐఎఫ్ బి పార్టీ సింహం గుర్తు కార్యకర్తలు, రఘున్న అభిమానులు, ఓజో ఫౌండేషన్ సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు



# బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని బంగాళాఖాతంలో పడేద్దాం

- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఉత్తమ్ పద్మావతి
- దొరల తెలంగాణకు,ప్రజల తెలంగాణకు మధ్య జరుగుతున్న ఎన్నికల యుద్ధం

**నడిగూడెం విశాలభారతి:** ప్రజల సంపదను లూటీ చేసిన బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని బంగాళాఖాతంలో పడేసి తెలంగాణలో ప్రజల ప్రభుత్వం తెచ్చుకుందామని టీపీసీసీ ఉపాధ్యక్షురాలు కోదాడ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఉత్తమ్ పద్మావతి అన్నారు.శుక్రవారం మండలం లోని వల్లాపురం, సిరిపురం, నారాయణ పురం, రామచంద్రపురం,కరివిరాల,వెంకటరామాపురం,కేశవపురం,గోపాలపురం, బృందవనపురం, నడిగూడెం గ్రామాలలో ఎన్నికల ప్రచారంలో పాల్గొని ఆమె మాట్లాడుతూ...బిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలుగా రాష్ట్ర ప్రజలను మోసం చేసుకుంటూ వస్తుందని, తెలంగాణ ప్రజలు సీఎం కేసీఆర్ చెప్పే మాయమాటలు విని ప్రజలు ఆగం కావద్దని ఆమె సూచించారు. బీసీ కార్డు పేరు చెప్పుకొని కోదాడ ఎమ్మెల్యే గా గెలిచిన మల్లయ్య యాదవ్ నియోజకవర్గ ప్రజలకు చేసింది ఏమి లేదని విమర్శించారు. దళిత బందు, మూడేఎకరాల భూమి పేరు తో దళితులను, బీసీ బందు పేరు తో బీసీ లను ఈ ప్రభుత్వం మోసం చేసిందని,కనీసం పేద ప్రజలకు ఒక్క ఇండ్లు కూడా నిర్మించి ఇవ్వలేదని మండిపడ్డారు.కాంగ్రెస్ చెప్పిందే చేస్తది, చేసేదే చెప్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీలు అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో అమలు చేస్తామని వెల్లడించారు.మాయమాటలతో మభ్యపెట్టిన బిఆర్ఎస్ పాలకులకు ఈనెల 30 న ఎన్నికలు జరిగిన తర్వాత బిఆర్ఎస్ కు రాష్ట్రంలో భవిష్యత్తు ఉండదన్నారు.దొరల తెలంగాణకు,ప్రజల తెలంగాణకు మధ్యన జరుగుతున్న ఎన్నికల్లో ప్రజలు గెలవడం వల్ల ప్రజల సంపద ప్రజలకు పంచబడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బూతుకూరి వెంకట రెడ్డి, జడ్పీటీసీ కవిత నాగరాజు, వైస్ ఎంపీపీ బడేటి వెంకటేశ్వర్లు,సర్పంచ్ లు లక్ష్మివీణబిక్షపతి నీలిమగాంధీ, నాగలక్ష్మి మల్లేష్‌యాదవ్, ఎంపీటీసి జ్యోతిసతీష్,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి సుదీర్,ఆయాగ్రామాల నాయకులు సురేందర్ రెడ్డి,వీరారెడ్డి,లింగారెడ్డి, అంజి,బాణాల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# పేదల అభ్యున్నతే బిజెపి లక్ష్యం మొగిలయ్య

**చిట్యాల విశాలభారతి:** పేద ప్రజల అభ్యున్నతే బిజెపి లక్ష్యమని నకిరేకల్ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి నకిరేకంటి మొగిలయ్య అన్నారు. చిట్యాల మున్సిపాలిటీలోని పలు వార్డులు, నేరడ, ఊరుమడ్ల, గ్రామాలలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో పాల్గొని మాట్లాడుతూ పేదల అభ్యున్నతి కోసం బిజెపి ప్రభుత్వం అనేక పథకాలను ప్రవేశపెట్టిందన్నారు.రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబ పాలన కొనసాగిస్తూ అవినీతికి పాల్పడుతున్నారని విమర్శించారు. బిజెపి అధికారంలోకి వస్తేనే రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందన్నారు. రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం నిధులు ఇస్తూన్నా వాడుకునె పరిస్తితి లేదన్నారు. పైగా బిజెపి పార్టీపై బిఆర్ఎస్ ప్రభుత్వం విమర్శలు చేస్తున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలంటే ఒకసారి బిజెపికి అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా మహిళా మోర్చ ఉపాధ్యక్షురాలు వనజా వాసుదేవ్, మండల అధ్యక్షుడు పొట్లపల్లి నర్సింహా, నాయకులు పల్లె వెంకన్న, గోషిక వెంకన్న, పట్టబత్ని గోపాల కృష్ణ,వరికుప్పల నర్సింహా, కమ్మంపాటి వెంకన్న, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఉచితంగా పుస్తకాలు పంపిణీ

**కోదాడ నియోజకవర్గ స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి పచ్చిపాల రామకృష్ణ**

**మునగాలవిశాల భారతి:** మండల పరిధిలోని గణపవరం జడ్పిహెచ్ఎస్ హైస్కూల్లో గ్రామానికి చెందిన పగిళ్ల సాయి భార్గవ్ కు కోదాడ నియోజకవర్గ స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి పచ్చిపాల రామకృష్ణ యాదవ్ ఉచితంగా పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పచ్చిపాల రామకృష్ణ మాట్లాడుతూ గ్రామానికి చెందిన పగిళ్ల బ్రహ్మయ్య నాగేంద్ర దంపతులు కొన్ని సంవత్సరాల క్రితం ఇద్దరు చనిపోయారని తరువాత కుమారుడు కుమార్తె పేదరికంలో ఉండే ఉన్నత చదువులు చదవలేక మగ్గిపోతున్నారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువులు కొనకాయిస్తూ ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకొని పాఠ్యపుస్తకాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. తల్లిదండ్రులని విద్యార్థులకు ప్రభుత్వం నుంచి సహకార అందకపోవటం మూలంగా ఇలాంటి పేదలు ఎంతోమంది విద్యను మధ్యలోనే వదిలేసి పరిస్థితి నెలకొందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలను కార్పొరేట్ స్థాయిలో నిర్మాణం చేసి ఉచిత విద్య అందజేయాలని కోదాడ ఆర్డిఓ సూర్యనారాయణ తన పిల్లలను ఇద్దరినీ ప్రభుత్వ విద్యాసంస్థలలో చదివిస్తున్నారని వారి ఆదర్శంగా తీసుకొని మిగతా అధికారులు రాజకీయ నాయకులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు తమ పిల్లలను ప్రభుత్వ బడిలో చేర్పించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు గైడ్స్ ఉచితంగా ఇవ్వకపోవడం వలన విద్యార్థులు తీవ్ర ఆర్థిక భారాన్ని గురవుతున్నారని అన్నారు. పగిళ్ల సాయి భార్గవ్ బాధ్యత తీసుకొని చదివిస్తానని వారు హామీ ఇచ్చారు. కోదాడ ప్రజలు తమపై నమ్మకం ఉంచి యాపిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలిపించి సామాన్యుడిని అసెంబ్లీకి పంపించి రికార్డు సృష్టించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు షేక్ ఖాసిం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బిజెపిని గెలిపిస్తే ఉచిత విద్య,వైద్యం

**బిజెపి అభ్యర్థి చల్ల శ్రీలత రెడ్డి**



**గరిడేపల్లి విశాల భారతి :** రాష్ట్రంలో బిజెపి ని గెలిపిస్తే ఉచిత విద్య,వైద్యం అందిస్తామని హుజూర్ నగర్ నియోజక వర్గ బిజెపి అభ్యర్థి చల్ల శ్రీలత రెడ్డి అన్నారు.శుక్రవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం పరిధిలోని అబిరెడ్డిగూడెం సుభాష్ నగర్,లక్ష్మీపురం గ్రామాలలో ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశాన్ని మోడీ అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తున్నాడని, మోడీ ప్రధాన మంత్రి అయ్యాక దేశంలో ఎక్కడా ఉగ్రవాద దాడులు జరగలేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులతోనే గ్రామాల్లో అభివృద్ధి జరిగిందని కానీ రాష్ట్ర ప్రభుత్వం మాత్రం సొమ్మొకరిది సోకొకరిది అన్నట్లు కేంద్ర ప్రభుత్వ నిధులను తమ నిధులుగా ప్రజలకు చెప్పుకుంటున్నారని అన్నారు. రాష్ట్రంలో బిజెపి ని గెలిపిస్తే కేంద్ర ప్రభుత్వ సహాయంతో రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు పెడుతుందని,అంతేకాకుండా మొదటి సారి బీసీ ని ముఖ్యమంత్రి చేస్తుందని అన్నారు.తనని ఎమ్మెల్యేగా గెలిపిస్తే నియోజక వర్గాన్ని అభివృద్ధి తో పాటు నిరుద్యోగులకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇప్పిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు నర్సింగ్ అంజయ్య అన్ని గ్రామ పార్టీ అధ్యక్షులు బిజెపి కార్యకర్తలు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## న్యాయవాదుల మద్దతు కోరిన కుంభం

**భువనగిరి విశాల భారతి:** భువనగిరి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి గాభువనగిరి న్యాయవాదుల బార్ అసోసియేషన్ సభ్యుల మద్ధతు కొరకు వారితో సమావేశమై మాట్లాడారు. ఈ ఎన్నికల్లో న్యాయవాదులంతా కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వాలని కోరారు. న్యాయవాదులకు సంబంధించిన మ్యానిఫెస్టోని వారికి తెలిపారు కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన. 6 గ్యారంటీ కార్డులు గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్, తంగేళ్లపల్లి రవికుమార్,మాజీ బార్ అధ్యక్షులు గోదా వెంకటేష్ గాడ్ నింగి విద్య సాగర్. రాజశేఖర్ రెడ్డి. వాసీమ్. పట్టణ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## బహుజన జాతి కోసం
# ప్రాణ త్యాగానికైనా సిద్ధం

- డబ్బులు పంచేవాడు ప్రజలకు ఏమి మంచి చేస్తాడు
- గృహలక్ష్మి పేరుతో మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారు
- బిఎస్పీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టే జానయ్య యాదవ్



**సూర్యాపేట విశాలభారతి:** బహుజన జాతి మేల్కొల్పడం కోసం ప్రాణ త్యాగానికైనా సిద్ధంగా ఉంటానని బిఎస్పి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టే జానయ్య యాదవ్ అన్నారు.శుక్రవారం సూర్యాపేట పట్టణంలోని 7వ, 8వ, 9వ వార్డులలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయం చూసి గృహలక్ష్మి పథకంతో పేద ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు. తొమ్మిది సంవత్సరాలలో లేని గృహలక్ష్మి ఎన్నికలకు మూడు నెలల ముందు ఏ విధంగా ఇస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు. డబ్బులు పంచేవాడు ప్రజలకు ఏ విధంగా న్యాయం చేస్తాడని అన్నారు. ఎన్నికల అప్పుడు డబ్బులు పంచి అధికారం రాగానే దోచుకోవడం మొదలు పెడుతున్నారని పేర్కొన్నారు. డబ్బులు తీసుకుని ఓట్లు వేస్తే మన భావితరాల భవిష్యత్తును మనం అమ్ముకున్నట్లు అవుతుందని అన్నారు.భవిష్యత్ తరాల కోసం ఏనుగు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిఎస్పి పార్టీ పట్టణ అధ్యక్షులు గండూరి కృపాకర్, తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి నాతాల రామిరెడ్డి, కౌన్సిలర్లు నీలాబాయి లింగ నాయక్, అన్నేపర్తి రాజేష్, మాజీ కౌన్సిలర్ కుంభం రజిత నాగరాజు, మీరా పర్వీన్ అక్బర్, కడారి హరిబాబు, ఏశబోయిన మల్లేష్, దైద ఈశ్వర్, పోకల భరత్, దైద మల్లేశ్వరి, బొల్లం సైదులు, పాంపాటి సతీష్, మాధవి, మీదాపురం నాగమణి, శంకర్, భవాని, సాయి రేఖ, మమత, భరత్, రేణుక, రింగ్ హర్షవర్ధన్ సత్తి ఆర్ట్స్ తదితరులు పాల్గొన్నారు.



## అభివృద్ధిని చూసి ఓటేయండి

- రియల్ ఎస్టేట్ వ్యాపారుల సమస్యలు పరిష్కరిస్తా
- రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి, బిఆర్ఎస్ సూర్యాపేట ఎమ్మెల్యే అభ్యర్థి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి

**సూర్యాపేట విశాలభారతి:** సూర్యాపేటలో జరిగిన అభివృద్ధిని చూసి ఈ ఎన్నికల్లో తనకు ఓటేసి గెలిపించాలని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి, బిఆర్ఎస్ పార్టీ సూర్యాపేట నియోజకవర్గ అభ్యర్థి గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని సీతామాలక్ష్మి ఫంక్షన్ హాల్ లో జరిగిన రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడారు. గత పాలకుల కంటే మెరుగ్గానే ఈ పదేళ్ల కాలంలో సూర్యపేటలో అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానని చెప్పుకొచ్చారు. గత పాలకులు వ్యాపారులను ఇబ్బందులకు గురి చేయడంతో పాటు భూకబ్జాలకు పాల్పడ్డారని విమర్శించారు. తాను ఎమ్మెల్యేగ గెలిచిన తర్వాత సూర్యాపేటలో మోడల్ మార్కెట్, మినీ ట్యాంక్ బండ్ నిర్మాణం ,మెడికల్ కళాశాల నిర్మాణం తో పాటు అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలు చేపట్టినట్లు గుర్తు చేశారు. గతంలో సూర్యాపేటలో రౌడీయిజంతో ప్రజలు భయభ్రాంతులకు గురయ్యే వారని కానీ నేడు బిఆర్ఎస్ పాలనలో ప్రశాంత వాతావరణములో ప్రజలు జీవనం సాగిస్తున్నారని చెప్పారు. రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ భవనానికి జిల్లా కేంద్రంలో 1000 గజాల స్థలం , కోటి రూపాయల నిధులు మంజూరు చేయించినట్లు చెప్పారు. జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ అధ్యక్షులు పంతంగి వీరస్వామి గౌడ్ మాట్లాడుతూ రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ భవనానికి నిధులు మంజూరు చేసినందుకుగాను మంత్రి జగదీశ్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఏమైనా సమస్యలు ఉంటే అసోసియేషన్ దృష్టికి తీసుకొస్తే జిల్లా అధికారులు, మంత్రి జగదీశ్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరిస్తానని చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ జిల్లా గౌరవ అధ్యక్షులు నిమ్మల శ్రీనివాస్ గౌడ్. పట్టణ అధ్యక్షులు జలగం సత్యం గౌడ్, జిల్లా గౌరవ సలహాదారుడు దేవత్ కిషన్ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి వెన్న శ్రీనివాస్ రెడ్డి,రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ కక్కిరేణి నాగయ్య గౌడ్,పందిరి మల్లేష్ గౌడ్,పల్స వెంకన్న గౌడ్, జిల్లా కోశాధికారి పాల సైదులు, పట్టణ ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి వెంకన్న, పట్టణ ఉపాధ్యక్షులు బానోత్ జానీ నాయక్, ఆకుల మారయ్య, ఖమ్మంపాటి అంజయ్య ,ఐతగాని మల్లయ్య, సోమలింగం, ఉపేందర్ ,బొమ్మగాని శ్రీనివాస్ గౌడ్, ఎలుగూరి రమా కిరణ్ గౌడ్, అమరవాది శ్రావణ్,పట్టేటి కిరణ్, సారగండ్ల కొటేష్ తదితరులు పాల్గొన్నారు.



## అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి

- బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి
- కాంగ్రెస్‌ను నమ్మి మోసపోవద్దు మోసపోతే గోసపడతాం
- సూర్యాపేట ను దేశంలో నంబర్ వన్ చేయడమే జగదీష్ రెడ్డి గారి లక్ష్యం
- కారు గుర్తుకు ఓటేసి అభివృద్ధి యజ్ఞం లో భాగస్వామ్యం అవ్వండి
- సూర్యాపేట లో సునీత జగదీష్ రెడ్డి విస్తృత ప్రచారం

**సూర్యాపేట విశాలభారతి:** కళ్ళ ముందు కనిపిస్తున్న బిఆర్ఎస్ అభ్యర్థి గుంటకండ్ల జగదీష్ రెడ్డి చేసిన అభివృద్ధిని చూసి మరోమారు ఆశీర్వదించండి అని మంత్రి సతీమణి గుంటకండ్ల సునిత విజ్ఞప్తి చేశారు. శుక్రవారం సూర్యాపేటలోని 25 వార్డులో గడపగడపకు ప్రచారం నిర్వహించిన సునిత జగదీష్ రెడ్డి, అభివృద్ధి సంక్షేమ పథకాలు మ్యానిఫెస్టోను వివరిస్తూ వార్డ్ కౌన్సిలర్ ఆకుల లవకుశ తొ కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సూర్యాపేట అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యం అన్నారు. కాంగ్రెస్‌ను నమ్మి మోసపోవద్దన్న సునిత జగదీష్ రెడ్డి,మోసపోతే గోసపడతాం అన్నారు.సూర్యాపేట ను దేశంలో నంబర్ వన్ చేయడమే జగదీష్ రెడ్డి గారి లక్ష్యం అన్నారు.30 వ తేదీన కారు గుర్తుకు ఓటేసి అభివృద్ధి యజ్ఞం లో భాగస్వామ్యం కావాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



## సోనియమ్మ రుణం తీర్చుకుంటాం

**భువనగిరి విశాల భారతి:** భువనగిరి పట్టణంలో ఇందిరానగర్ 22వ వార్డు,23వ వార్డులకు సంబంధించిన సుమారు 26 మంది యువకులు తాతల నాటి నుండి ఇందిరా గాంధీ మీద అభిమానంతో ఉన్న కుటుంబాలకు సంబంధించిన నూతనంగా ఓటు నమోదు చేసుకొని మొదటిసారి ఓటు కాంగ్రెస్ పార్టీకి వేయాలని కాంగ్రెస్ పార్టీకి ఆకర్షతులై రాహుల్ గాంధీ గారు భారత్ జోడోయాత్ర ద్వారా యువకుల కు భారత్ జూడో నఫ్రత్ చోడ అనే సందేశంతో యువకులకు ప్రేరేపణ కలిగించి అలాగే సోనియా గాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను పేద ప్రజలకు లబ్ధి చెందుతూనే ఉద్దేశంతో ఈరోజు కాంగ్రెస్ పార్టీ లో భువనగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి కూతురు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో జాయిన్ కావడం జరిగింది కుంభం అనిల్ కుమార్ రెడ్డి గెలుపు కోసం అహర్నిశలు కష్టపడి అనిల్ రెడ్డి ని ఎమ్మెల్యేగా గెలిపించుకుంటామని అన్నారు ఈకార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ 23వ వార్డు కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ 22వ కాంగ్రెస్ పార్టీ నాయకులు చల్ల కిషోర్ బట్టు మహేందర్ బుగ్గ మైసయ్య బండారు అశోక్ వర్ధన్ గోపి బాబు కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అయినా యువకులు పడిగెల మణికంఠ భూషపాక దినేష్ పల్లెర్ల విజయ్ భూషపాక సంపత్ కోళ్ల బాలు బర్రె వరుణ్ బర్రె భువన్ వడ్లకొండ శివఇటికల మహేందర్ బర్రె వంశీ కుశంగళ్ళ రాము పాకాల అనిల్ బందేల ప్రసన్న ఎండి సాదిక్ భానోత్ వరుణ్ తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ లో చేరిన శెట్టి బాలయ్య

**భువనగిరి విశాల భారతి:** బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు యాదవ్ సంఘం అధ్యక్షులు శెట్టి బాలయ్య కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ లో చేరడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడు తు కెసిఆర్ కుటుంబ పాలన లో ప్రజలు తీవ్ర అసంతృప్తి ఉన్నారు అని తెలిపారు. తెలంగాణ పేరు మర్చి బిఆర్ ఎస్ పెట్టడం చాలా దురదృష్టం అని వాయిక్యాల చేసారు తెలంగాణ పార్టీ పేరు మార్చిడం వల్లే బిఆర్ఎస్ ఈ సారి ఉడి పోతుంది అని తెలిపారు .ఈ కార్యక్రమం లో పొత్నాక్ ప్రమోద్ కుమార్. బర్రె జహంగీర్. మాజీ ఎంపీపీ తోట కోర వెంకటేష్ యాదవ్. బెల్లి చంద్ర శేఖర్. వాడిచార్ల కృష్ణ యాదవ్. యాదగిరి రసాల నర్సింహా యాదవ్ తదితరులు పాల్గున్నారు.



## బడుగు,బలహీన వర్గాల సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

- కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో తో పేద ప్రజల జీవితాల్లో వెలుగులు
- మాజీ మంత్రి, సూర్యాపేట కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి రాంరెడ్డి దామోదర్ రెడ్డి

**సూర్యాపేట విశాలభారతి:** బడుగు బలహీన వర్గాల సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని, చేయి గుర్తుకు ఓటు వేసి తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియమ్మ రుణాన్ని మనం తీర్చుకోవాలని మాజీ మంత్రి, సూర్యాపేట కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి రాంరెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు. శుక్రవారం సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని రాయినిగూడెం గ్రామంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో పాల్గొని ఆయన ప్రసంగించారు.కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో తో పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నిండనున్నాయని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీ లను వెంటనే ప్రభుత్వం అమలు చేయడం జరుగుతుందని చెప్పారు. అరు గ్యారంటీ లలో భాగంగా ప్రతి మహిళకు రూ.2500 ఇవ్వడం జరుగుతుందని,రూ.500 కు ప్రతి కుటుంబానికి గ్యాస్ సిలెండర్ ఇవ్వడంతో పాటు రెండు లక్షలు రైతు రుణ మాఫీ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అదే విధంగా నేటికీ ఇంటి స్థలం లేని నిరుపేద కుటుంబానికి ఇంటి స్థలం, ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షల వరకు ఆర్థిక సహాయం, ఉన్నత విద్యా అందించే లక్ష్యం తో విద్యా బరోసా పథకం ద్వారా నిరుపేద గిరిజన విద్యార్థులకు, అంబేద్కర్ విద్యా బరోసా పేరుతో విద్యార్థులకు ఉన్నత విద్యాను అందించడం జరుగుతుందని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ప్రతి కుటుంబానికి రెండు వందల యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా చేయడం జరుగుతుందని అన్నారు. ఎన్నికల మేనిపెస్టో లో హామీలు ఇచ్చి హామీలు అమలు చేయకుండా మాయ మాటలు చెబుతున్న బీ ఆర్ ఎస్ కు ఈ ఎన్నికలలో తగిన బుద్ధి చెప్పాలని కోరారు. మాజీ ఎంపీటీసీ, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఏలుగూరి వెంకటేశం గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ ప్రచార కార్యక్రమంలో కౌన్సిలర్ ఎడ్ల గంగాభవాని వీరమల్లు యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎలగబోయిన మధు, ఎలుగూరి వీరయ్య గౌడ్, కొప్పుల రాంరెడ్డి, సంధనబోయిన కిరణ్, జంగలి సైదులు, ఎడ్ల ఉపేందర్, నంద్యాల శ్రీనివాస్ రెడ్డి, నంద్యాల బిక్షంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## ఉత్తమ్ పద్మావతిని అత్యధిక మెజారిటీతో గెలిపించండి

**నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు పందిరి నాగిరెడ్డి**

**కోదాడ విశాల భారతి:** కోదాడ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఉత్తమ్ పద్మావతి కి ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు పందిరి నాగిరెడ్డి అన్నారు. కోదాడ పట్టణంలో 26వ వార్డులో ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను వివరిస్తూ మాట్లాడారు. కోదాడ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ కి ప్రజలు అండదండ రోజుకు పెరుగుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారెంటీలను అమలు చేసి ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తుందని వారు అన్నారు. టిఆర్ఎస్ పార్టీ చేస్తున్న అసత్య ప్రచారాలను నమ్మవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు భషీర్, బాగ్దాద్, శంషుద్దీన్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## అంతిమయాత్రలో పాల్గొన్న కుంభం

**భువనగిరి విశాల భారతి:** భువనగిరి పట్టణ కాంగ్రెస్ సీనియర్ నాయకులు సాధం కృష్ణ మరణించగా భువనగిరి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి వారి పార్థివ దేహానికి పూలమాలవేసి, నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అదేవిధంగా ఆర్ బి నగర్ కు చెందిన కాంగ్రెస్ నాయకులు మస్కూరి రాజు మరణించగా భువనగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి వారి పార్థీవ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ



కార్యక్రమంలో తంగళ్ళపల్లి రవికుమార్ గ్యాస్ చిన్న డాకూరి సురేష్ ,సతీష్, నక్కల ఆదినారాయణ బింద్దె కృష్ణ, పోతశెట్టి చంద్రపాల్, పాల్గొన్నారు.



## డాక్టర్ రామచంద్రు నాయక్ గెలుపు కోసం
# జోరుగా ఇంటింట ప్రచారం

- రెడ్యా నాయక్ ని ఓడించేందుకు కాంగ్రెస్ కార్యకర్తలు ఒకటి కావాలి
- కారు గుర్తుకు ఓటేస్తే మీకు ఉద్యోగాలువస్తాయా
- రెడ్యానాయక్ లోకల్ లోకల్ అంటున్నారు
- లోకల్ ఉండి పీకిందేంది ?.
- కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు లూనావత్ విజయ్ నాయక్

**మహబూబాబాద్ విశాల భారతి:** మహబూబాబాద్ జిల్లా కురవి మండలం బంచరాయితండ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు డాక్టర్ రామచంద్రనాయక్ గెలుపు కోసం జోరుగా ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బంచరాయితండ కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు లూనావత్ విజయ్ నాయక్ మాట్లాడుతూ.... ఎమ్మెల్యే రెడ్యానాయక్ నీ ఓడించేందుకు ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ఒక్కటి కావాలని అన్నారు. గతంలో రెడ్యానాయక్ తల్లి లాంటి కాంగ్రెస్ పార్టీలో గెలిచి తరువాత అదే కన్నతల్లి కాంగ్రెస్ పార్టీ రొమ్ము గుద్ది టిఆర్ఎస్ లో పోయిన దొంగ రెడ్యా నాయక్ అని, ఓటర్లను వివరించారు. ప్రజలారా మీరందరూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ రామచంద్రనాయక్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే సబ్బండ వర్గాలకు న్యాయం జరుగుతుందని తెలిపారు. డోర్నకల్ గడ్డ కాంగ్రెస్ అడ్డ అని గుర్తుపెట్టుకోవాలని రెడ్యా నాయక్ ని సవాల్ విసిరారు. బంగారు తెలంగాణ పేరుతో కెసిఆర్ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని మండిపడ్డారు. రాష్ట్రంలో కెసిఆర్ నియోజకవర్గంలో రెడ్యానాయక్ పాలనకు ప్రజలు చరమగీతం పాడేందుకు సిద్ధంగా ఉన్నారని వివరించారు. డోర్నకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి రామచంద్రనాయక్ గెలుపు కోసం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి ఆరు గ్యారెంటీ పథకాలను వివరించారు. డాక్టర్ రామచంద్రనాయక్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో బంచరాయితండ గ్రామ యూత్ అధ్యక్షులు లూనావత్ కృష్ణ, మాజీ సర్పంచ్ పున్నం, రామారావు, చందు, సేట్య, బీక్కు, రమేష్, బద్రు, భాస్కర్, లింగు, విజు, అప్పారావు, వీరు, శంకర్, తదితరులు పాల్గొన్నారు.



## డబ్బును ఓడించండి నిజాయితీని గెలిపించండి


- నోటు ఇవ్వండి ఓటు వేయండి
- నకిరేకల్ బి ఎస్ పి అభ్యర్థి మేడి ప్రియదర్శిని

**రామన్నపేట విశాల భారతి:** నకిరేకల్ నియోజకవర్గం రామన్నపేట పట్టణం కేంద్రం, నీర్నెముల, శోభనాద్రిపురం, లక్ష్మాపురం ల,కొత్తగూడెం నిదానపెల్లి గ్రామాలల్లో బి ఎస్ పి అభ్యర్థి మేడి ప్రియదర్శిని ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రామన్నపేట పట్టణ కేంద్రంలో షాప్ టు షాప్, గ్రామాల్లో గడప గడప తిరుగుతూ డబ్బును ఓడించండి నిజాయితీని గెలిపించండి అంటు నోటు ఇవ్వండి ఓటు వెయ్యండి అంటూ తిరిగారు.మేడి ప్రియదర్శిని మాట్లాడుతూ ప్రజాస్వామ్యం బద్ధంగా ప్రతి ఒక్కరూ ప్రోలోభావాలకు గురికాకుండా ఓటు వేయాలని తన ఎన్నికల ఖర్చులను కూడా ప్రజల నుండే సేకరిస్తున్నట్టు ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు గద్దపాటి రమేష్, నియోజకవర్గ ఉపాధక్షులు పావిరాల నర్సింహా యాదవ్,మండల అధ్యక్షులు మేడి సంతోష్, మండల ఉపాధక్షులు గుని రాజు, మండల ప్రధాన కార్యదర్శి నకిరేకంటి నర్సింహా, మండల కార్యదర్శి బందెల అనిత, మండల కోశాధికారి గట్టు రమేష్, నాయకులు నన్నెపక రామ్ కుమార్,మల్లేష్, వినయ్, మల్లికార్జున్, ఉదయ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల విధుల్లో ఎఫ్ఎస్టి, ఎస్ ఎస్ టి విధులు ముఖ్యమైనవి

**ఎస్పీ రాహుల్ హెగ్డే**

**సూర్యాపేట విశాలభారతి:** ఎన్నికల విధుల పర్యవేక్షణలో భాగంగా శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయం నుండి వీడియో కాన్ఫిరెన్స్ ద్వారా ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్స్, స్టాటికల్ సర్వే లైన్స్ టీమ్స్ సిబ్బందికి జిల్లా ఎస్పి రాహుల్ హెగ్డే పలు సూచనలు చేశారు.
ఎన్నికల నిర్వహణలో ఎఫ్ఎస్టి, ఎస్ఎస్టి టీమ్స్ విధులు చాలా ముఖ్యమైనవని, శాంతి భద్రతల సిబ్బందితో సమన్వయంతో పని చేస్తూ అక్రమ రవాణా ను నిరోధించడంలో, ప్రలోభాలు నివారణలో ప్రధానంగా పని చేస్తున్నారని తెలిపినారు. ఎన్నికల సమయం సమీస్తున్నందున సిబ్బంది చాలా సమర్థవంతంగా పని చేయాలని అన్నారు.ఎన్నికల ముందురోజు నుండి ప్రజల నుండి పిర్యాదులు పెరుగుతాయని, ఫోన్ కాల్స్ ద్వారా, సోషల్ మీడియా ద్వారా చాలా సమాచారం అందే అవకాశం ఉన్నది అని తెలిపినారు. ప్రతి పిర్యాదు, సమాచారాన్ని పరిశీలించి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉన్నది అని



తెలిపినారు. సమయాన్ని వృదా చేయకుండా వేగంగా పని చేయాలని కోరినారు. స్థానిక సిబ్బంది తో సమన్వయంతో పని చేస్తూ డబ్బు సరఫరా, మద్యం సరఫరా, ఇతర వస్తువుల సరఫరా ను సమర్థవంతంగా నివారించాలని కోరినారు. అధికారుల ఫోన్ నంబర్స్ ను అందుబాటులో ఉంచుకోవాలని, స్ట్రైకింగ్ ఫోర్స్ చాలా ముందస్తుగా పనులు చేయాలని అన్నారు.
వీడియో కాన్ఫిరెన్స్ నందు అన్ని నియోజకవర్గాల పరిధిలో పని చేస్తున్న ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్స్, స్టాటికల్ సర్వే లైన్స్ టీమ్స్ సిబ్బంది, పోలీస్ నోడల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రజా ఆశీర్వాద సభలో పాల్గొన్న ముఖ్యమంత్రి కేసీఆర్

**మంచిర్యాల, విశాల భారతి:** ఓటును సద్వినియోగం చేస్తే వచ్చే ఐదేళ్లు మంచిర్యాల భవిష్యత్తు బాగుంటుందని ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. శుక్రవారం నస్పూర్లో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో కే సీ ఆర్ మాట్లాడుతూ.. మంచి ఎమ్మెల్యేలు గెలిస్తే మంచి ప్రభుత్వం వస్తుందని తెలిపారు. ఎన్నికల వేళ ప్రజలు ఆగమాగం కాకుండా ఆలోచించి ఓటు వేయాలని కోరారు. ప్రజలు ఆలోచించి ఎవరికీ ఇస్తే మనకు మంచి జరుగుతుందో వారికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ తెలంగాణ భవిష్యత్తు మీ చేతిలో ఉందని అన్నారు. ఈ సభలో ఎమ్మెల్యే దివాకర్ రావు, ఎంపీ వెంకటేష్ నేత, మాజీ ఎమ్మెల్యే అరవిందరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## పార్టీలు చూడకుండా అభివృద్ధి చేశాను

**బాల్కొండ, విశాల భారతి:** గ్రామాల్లో అభివృద్ధిని అందించడంలో తాను ఈ పార్టీ ఆ పార్టీ అని చూడలేదని, ఇప్పుడు పార్టీలకు అతీతంగా తనను ఆశీర్వదించి గెలిపించాలని రాష్ట్ర ఆర్అండ్‌బీ శాఖ మంత్రి, బాల్కొండ బీఆర్ఎస్ అభ్యర్థి వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. శుక్రవారం బాల్కొండ నియోజకవర్గం వేల్పూర్ మండలంలోని అమీనాపూర్, లక్కోరా గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ కాళేశ్వరం నీటిని పోచంపాడ్‌లో నింపడం ద్వారా గుత్ప, నవాబు ఎత్తిపోతలకు నీటికి కొరత లేకుండా చేశానన్నారు. ఈ ఎత్తిపోతలకు నీటి కొరత లేకుండా పోవడంతో లక్కోరా, అమీనపూర్ గ్రామాల్లో చెరువులకు సైతం నీటి ఢోకా లేకుండా పోయిందన్నారు. కుల సంఘ భవనాలకు ముఖ్యమంత్రి ప్రత్యేక నిధులు తెచ్చానన్నారు. మీరు



మంచి మెజారిటీతో గెలిపిస్తే కేసీఆర్ నన్ను మంచి పొజిషన్‌లో ఉంచుతారన్నారు. కేసీఆర్ మళ్లీ గెలిస్తే సంక్షేమ పథకాలు నిరంధిగా కొనసాగుతాయన్నారు. మరోసారి ఆశీర్వదించి గెలిపిస్తే మళ్లీ ఐదేండ్లు సేవలు అందిస్తానన్నారు.



## తండ్రి కోసం తనయుడు ప్రచారం

**అభివృద్ధిని చూడండి**
**సతీష్ కుమార్ ను గెలిపించండి**

**సైదాపూర్, విశాల భారతి:** మండలంలోని ఎలబోతారం,జాగీర్ పల్లి,సర్వాయిపేట,పెర్కపల్లి,ఆకునూర్,వెంకటేశ్వరపల్లి,ఎక్లాస్ పూర్, ఘనపూర్ గ్రామాల్లో బీఆర్ఎస్ యువ నాయకులు సతీష్ కుమార్ తనయుడు వొడితల ఇంద్రనీల్ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. హుస్నాబాద్ నియోజకవర్గం 2014కు ముందు ఎట్లా ఉండే ఇప్పుడు ఎట్లా అభివృద్ధి జరిగింది ప్రజలందరూ ఆలోచించి మూడవసారి హుస్నాబాద్ ఎమ్మెల్యేగా తన తండ్రి సతీష్ కుమార్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. దళిత బంధు బీసీ బంధు రైతుబంధు ప్రభుత్వం చేస్తున్న పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సోమారపు రాజయ్య, ఆకులూరి ఎంపిటిసి బద్దిపడిగే రవీందర్ రెడ్డి, ఎగ్లాస్పూర్ మాజీ సర్పంచ్ చిక్కుల సంపత్, రాయి చెట్టు చంద్రయ్య మోహన్ రెడ్డి, గడ్డం శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా కొండ ప్రదక్షిణ

**పల్లకీలో ఉరేగిన శ్రీ చక్రస్వామి**

**బాల్కొండ, విశాల భారతి:** నిజామాబాద్ జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన భీమ్‌గల్ మండలంలోని లింబాద్రి గుట్టపై జరుగుతున్న కార్తీక మాస బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం మధ్యాహ్నం కొండ ప్రదక్షిణం కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా శ్రీ చక్రస్వాముల వారిని పల్లకీలో పూలతో సర్వాంగ సుందరంగా బోయిలు కాగడాలతో వెంట రాగా మేళతాళాల నడుమ ఆశేష జనవాహిని గోవింద నామస్మరణ చేస్తుండగా ఊరేగింపు ముందుకు సాగింది. కార్తీక పౌర్ణమి రోజు సాగే రథోత్సవ కార్యక్రమానికి ఎటువంటి అవాంతరాలు జరగకుండా దుష్టశక్తుల దృష్టి పడకుండా ఉండేందుకు గాను శ్రీ చక్రస్వాములు గుట్టకు చక్ర భంధనం వేయడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశామని ఆలయ నిర్వాహకులు తెలిపారు. రథోత్సవానికి మరో రెండు రోజులే గడువున్నందున



సూదర తీరాల నుండి భక్తులు తరలివచ్చి గర్భాలయంలో స్వామివారిని దర్శించుకుంటున్నారు.

# లిక్కర్ వ్యాపారుల ఇష్టారాజ్యం

- రూల్స్ బ్రేక్ చేసి కస్టమర్లకు అధిక మొత్తంలో లిక్కర్ విక్రయిస్తున్న వైన్స్ వ్యాపారులు
- ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చి 42 రోజులు దాటింది
- 52 రోజుల్లో 45,642 కాటన్ల లిక్కర్, 61,737 కేసుల బీర్ల విక్రయించినట్లు వెల్లడించిన అధికారులు
- భారీగా లిక్కర్ డంప్ ఉన్నట్లు అరోపణలు

**మిర్యాలగూడ విశాలభారతి:** అసెంబ్లీ ఎలక్షన్ కోడ్ అమల్లో ఉన్నప్పటికీ మిర్యాలగూడ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో వైన్స్ వ్యాపారులు...ఎక్సైజ్ రూల్స్ ను తుంగలో తొక్కి కస్టమర్లకు అధిక మొత్తంలో లిక్కర్, బీర్లను విక్రయిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. తాజాగా ఈ నెల 23 వ తేదీన పట్టణంలోని ఓ వైన్స్ నుంచి ఓ బస్తాల్లో లిక్కర్ ను తీసుకెళ్లడం.ఆ వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. లిక్కర్, బీర్లు కొనుగోలు చేసిన ప్రతి కస్టమర్ కు బిల్ ఇవ్వాలన్న రూల్ ఉన్న... వైన్స్ వ్యాపారులు ఏనాడు అమలు



చేసింది లేదు. ఎక్సైజ్ ఆఫీసర్లు సైతం... కస్టమర్లకు రశీదు ఇచ్చే విషయమై పట్టించుకున్నది లేదు. ఇదే అదునుగా వైన్స్ వ్యాపారులు లిక్కర్ స్టాక్, సేల్స్ రికార్డులను తారుమారు చేసి...తమ పరిధిలో ఉన్న బెల్టు షాపులకు, ఎన్నికల సమయాల్లో ను గుట్టుగా అడ్డగోలుగా లిక్కర్ సప్లై చేస్తుంటారనేది బహిరంగ రహస్యం. సాధారణ రోజుల్లో 50 నుంచి 60 శాతం లిక్కర్ బెల్ట్ షాపులోనే సేల్ అవుతున్నట్లు సమాచారం. 1.3 లక్షల కాటన్ల లిక్కర్, బీర్ల సేల్స్.మిర్యాలగూడ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో మిర్యాలగూడ పట్టణం, మండలం సహా, వేములపల్లి, దామరచర్ల, మాడుగులపల్లి, అడవిదేవులపల్లి లో కలిపి మొత్తం 26 వైన్స్ లు, టౌన్ లో ఆరు బార్లు ఉన్నాయని ఆఫీసర్లు తెలిపారు. అక్టోబర్ 1వ తేదీ నుంచి ఈనెల 21వ తేదీ వరకు ఇక్కడి వైన్స్ ల ద్వారా 45, 642 కాటన్ల లిక్కర్, 61,637 కాటన్ల బీర్లు(1,07379) సేల్ అయినట్లు అధికారులు వెల్లడించారు. గతనెల అక్టోబర్ 10వ తేదీ నుంచి ఎన్నికల కోడ్ అమలై ఈ నెల 21వ తేదీ నాటికి 42 రోజులు దాటింది. ఈ నేపథ్యంలో అనధికారికంగా నిర్వహించే బెల్ట్ షాపులను మూసివేసింది తెలిసిందే. ఈ తరుణంలోనూ సదరు లోకల్ వైన్స్ వ్యాపారులు సాధారణ రోజుల మాదిరిగానే లిక్కర్ సేల్స్ చూపించడం పలు అనుమానాలకు తావిస్తోంది. నిత్యం 49,254 వేల మందికి పైగా లిక్కర్ సేవించిండ్రా గుట్టుగా స్టాక్ డంప్ చేసిండ్రా....? మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలో 2,31,391 మంది ఓటర్లు ఉన్నారు. ఇందులో 113,911 మంది పురుష ఓటర్లు ఉన్నారు. స్థానికేతరులు లోకల్ కు వచ్చి తాగే వారిని కలుపుకుంటే 1.35 లక్షల మంది మద్యం సేవిస్తున్నట్లు అధికారుల లెక్కలు చెబుతున్నాయి..అక్టోబర్ నుంచి ఈ నెల 21వ తేదీ వరకు ( 5,47,707 ఫుల్ బాటిల్స్) 7,40,844 బీర్లు) అమ్మినట్లు లోకల్ ఎక్సైజ్ అధికారులు వెల్లడించిన గణాంకాలను బట్టి తెలుస్తోంది. సగటున 2 బీర్లు, 4 క్వార్టర్లను నిత్యం 49,254 మంది 52 రోజుల పాటు 25.61 లక్షల మంది సేవించినట్లు...లిక్కర్ సేల్స్ గణాంకాలను పరిశీలిస్తే అర్థమవుతుంది. ఈ లెక్కన నిత్యం 40శాతం మంది లోకల్, 18. 7 శాతం మందికి పైగా నాన్ లోకల్ ప్రజలు 58.7 శాతం మంది..ఈ లిక్కర్ ను సేవించారా లేక అక్రమంగా గుట్టుగా డంప్ చేసిండ్రా అనేది సేల్స్ బిల్లులను పరిశీలిస్తే లిక్కర్ విక్రయ బాగోతం బయటపడనుంది. ఉన్న ఓటర్లలో సగానికి మందికి పైగా కనీసం రెండు బీర్లు, నాలుగు క్వార్టర్లను రెగ్యులర్ గా తీసుకుంటున్నట్టు ఉన్న లెక్కలు...మద్యం అక్రమ విక్రయాలకు నిదర్శనంగా కనిపిస్తోంది. కేసుల నమోదు రూల్స్ కు విరుద్ధంగా తరలిస్తున్న లిక్కర్ ను పట్టుకొని మొత్తం 242 కేసులు నమోదు చేసి 78 మందిని అరెస్ట్ చేసి 6 వెహికిల్స్ ను సీజ్ చేసినట్లు లోకల్ ఎక్సైజ్ వెల్లడించారు. నిబంధన ల ప్రకారమే మద్యం విక్రయాలు సాగుతున్నాయని చెప్పారు.



## ఒక్కసారి ఆశీర్వదించండి ఐదేళ్లు మీ సేవకుడిగా పనిచేస్తా

**డబుల్ ఇంజన్ సర్కార్ ద్వారా**
**పేదలకు న్యాయం**

**ధర్పల్లి, విశాల భారతి:** ధర్పల్లి మండలంలోని కొట్టాలపల్లి గ్రామం నుండి హొన్నజిజపేట్,వాడి, సీతయిపేట్,ధర్పల్లి మండలం మీదుగా కాలేజ్ తండా, చేరుతండ వరకు నిజామాబాద్ రూరల్ బిజెపి అభ్యర్థి దినేష్ కులాచారి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో భాగంగా వందలాది సంఖ్యలో యువకులు, రైతులు పెద్ద ఎత్తున తరలి వచ్చి దినేష్ కులచారికి బైక్ లతో ర్యాలీ రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా దినేష్ కులచారి మాట్లాడుతూ..నరేంద్ర మోడీ కరోనా సమయంలో ఉచితంగా ప్రతీ ఒక్కరికీ టీకాలు ఇవ్వడం జరిగిందని.. ఆయుష్మాన్ భారత్ కింద ఐదు లక్షల ఆరోగ్య బీమా పథకాన్ని అమలు చేయడం జరిగిందని అన్నారు. కావున బిఆర్ఎస్ కు కానీ కాంగ్రెస్ కు గాని ఓటేస్తే మన జీవితం అంధకారంగా అవుతుందని, మన రూరల్ నియోజకవర్గంలో నిజాయితీగల వ్యక్తి బడుగు బలహీన వర్గాలకు చెందిన మున్నూరు కాపు బిసిబిడ్డగా మీ ముందుకు వచ్చాను.. నేను గెలిచిన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డ్, రైతులకు,పంటకు మద్దతు ధర,400 లకే గా సిలెండర్, పది లక్షల ఆరోగ్య భీమా అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి ధర్పల్లి మండల అధ్యక్షుడు లోలం గంగారెడ్డి,డిచ్ పల్లి ఎంపీపీ గద్దె భూమన్న, మాజీ జెడ్పిటిసి కర్క గంగారెడ్డి ,మహిపాల్ యాదవ్, పాల్దే గంగాదాస్, రాజేందర్ గౌడ్, చిలుక మహేష్, చెలిమెల నవీన్,నరేష్ గౌడ్, సదానంద్ గౌడ్,గోపాల కృష్ణ, సేవాలాల్, రాజశేఖర్,చిలుక రాజు, వినయ్, మండల బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## సవాలను స్వీకరించలేని ప్రశాంత్ రెడ్డి ప్రజలకు క్షమాపణలు చెప్పాలి

**కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి**
**ముత్యాల సునీల్ కుమార్**

**బాల్కొండ, విశాల భారతి:** కర్ణాటకలో పథకాలు అమలు కావట్లేదని బాల్కొండ నియోజకవర్గంలో తప్పుడు ప్రచారం చేస్తున్న ప్రశాంత్ రెడ్డి కర్ణాటక ఎమ్మెల్యే బాల్కొండకు వచ్చి సవాలు విసిరితే ఆ సవాలు స్వీకరించలేక పారి పోయి మళ్లీ తప్పుడు ప్రచారాలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ముత్యాల సునీల్ కుమార్ తెలిపారు. మంత్రి ప్రశాంత్ రెడ్డి కర్ణాటక వెళ్లి అక్కడ కాంగ్రెస్ గ్యారంటీలు అమలు అవుతున్నాయో లేదో తెలుసుకోవాలని కర్ణాటక కాంగ్రెస్ ఎమ్మెల్యే ప్రదీప్ స్వయంగా చూపిస్తారని తెలిపారు. భీమ్‌గల్ మండల కేంద్రం,ముచ్కూర్ గ్రామాలలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సునీల్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కర్ణాటకలో ఐదు పథకాలను అమలు చేస్తుందని డిసెంబర్ 3న తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ



బంపర్ మెజారిటీతో గెలుస్తుందని,తరువాత 100 రోజుల్లో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని తెలిపారు. తెలంగాణ ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీతోనే తెలంగాణ ప్రజలకు న్యాయం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీకి ఒక్క అవకాశం ఇచ్చి తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## బీఆర్ఎస్ తోనే ముస్లిం మైనార్టీల అభివృద్ధి

**ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కర్ రావు**

**మిర్యాలగూడ విశాల భారతి:** స్వరాష్ట్ర సాధకుడు సీఎం కేసీఆర్ పాలనలో ముస్లిం మైనార్టీల అభివృద్ధి, సంక్షేమం సాధ్యమైందని ఇందుకు మైనార్టీల స్కూళ్ల ఏర్పాటు, షాదీ ముబారక్, ఇతర స్కీంలే నిదర్శమని ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కర్ రావు అన్నారు. శుక్రవారం మిర్యాలగూడ పట్టణంలోని రాంచంద్రగూడెం,సీతారాంపురం, షాబ్ నగర్, ఏరియాల్లో మసీద్రాంగణాల్లోమైనార్టీలను కలిసి ముస్లిం మత పెద్దలతో ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో అన్ని మతాలకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెప్పారు. బీఆర్ఎస్ పార్టీకి తనకు హ్యాట్రిక్ విజయం అందించాలని కోరారు. మైనార్టీ బంధు, విదేశీ విద్య, ఇతర స్కీంలను అమలు చేస్తామన్నారు. అదే విధంగా నల్లమోతు సిద్ధార్థ, చైతన్య మసీదు ప్రాంగణాల్లో మైనార్టీ సోదరులను కలిసి వారి సమస్యలను తెలుసుకున్నారు. కారు గుర్తుకు ఓటేసి భాస్కర్ రావు అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తిరునగర్ భార్గవ్, అమరేందర్ రెడ్డి, రంగారెడ్డి,జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు మోసిన్ అలీ, కరీం, పాష, అహ్మద్ చావూష్, చాంద్ పాషా, ఎండి హాబీబ్, ఖలీల్, మదార్ బాబ, గయాస్, నజీర్ తదితరులున్నారు.

## భాస్కర్ రావు ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలి

**31వ వార్డు ఎన్నికల ప్రచారంలో**
**బీఆర్ ఎస్ నేతలు**

**మిర్యాలగూడ విశాలభారతి:** మైనార్టీ ఇతర వర్గాల సంక్షేమం అభి వృద్ధికికి పాటు పడుతున్న బీఆర్ ఎస్ అభ్యర్థి నల్లమోతు భాస్కర్ రావును అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతూ శుక్రవారం మిర్యాలగూడ పట్టణంలోని 31వ వార్డు బంగారు గడ్డ లో ఆ వార్డు చాంద్ పాషా అధ్వర్యంలో బీఆర్ ఎస్ నేతలు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మైనార్టీ లీడర్లు మాట్లాడారు. బీఆర్ ఎస్ ప్రభుత్వం లో అనేక పథకాలు అమలయ్యాయని వాటి కొనసాగింపు కు మళ్లీ బీఆర్ ఎస్ పార్టీని గెలిపించాలన్నారు. ప్రతి పక్ష పార్టీలు రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది లేదు



స్కీం లను అమలు చేసేది లేదన్నారు. కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ ఎస్ మైనార్టీ నాయకులు ఎండి హబీబ్, ఖలీల్ ,సాదిక్ బత్తిని సాయి ప్రసాద్ ,మహేష్ సంతోష్ ,రఫీ ,ఇమ్రాన్ , పురం వెంకట్, మౌజం అలీ, నవీన్ ఉన్నారు



## బిఆర్ఎస్ పట్టం కట్టండి - ఎమ్మెల్యే చిరుమర్తి

- మున్సిపాలిటీ ని అభివృద్ధి చేసిన ఘనత బిఆర్ఎస్ ధే
- చిట్యాల పట్టణం ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే చిరుమర్తి

**చిట్యాల విశాలభారతి:** నకిరేకల్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన బిఆర్ఎస్ పార్టీకే పట్టం కట్టాలని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు.చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని 10, 11, 12 వార్డులలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నకిరేకల్ నియోజకవర్గాన్ని గణనీయంగా అభివృద్ధి చేసిన ఘనత బిఆర్ఎస్ పార్టీదే అని, చిట్యాల మున్సిపాలిటీని అభివృద్ధి చేసి ఉత్తమ మున్సిపాలిటీగా తీర్చిదిద్దామని ఎవరెన్ని కుట్రలు కుతంత్రాలు చేసిన నకిరేకల్ నియోజకవర్గంలో గెలుపు బిఆర్ఎస్ పార్టీ దే అన్నారు. అభివృద్ధి ధ్యేయంగా బిఆర్ఎస్ ప్రభుత్వం ఆసరా, వికలాంగుల పెన్షన్ లని పెంచారని సౌభాగ్య లక్ష్మి, గ్యాస్ రూ.400 లకే అందిస్తారని అన్నారు. విద్య, వైద్యం, వ్యవసాయం ఇలా అన్ని రంగాలను అభివృద్ధి చేస్తూ అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా బిఆర్ఎస్ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తామని కలలు గంటుందని గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పరిస్థితులు ఏవిధంగా ఉండేనో అందరికీ తెలుసన్నారు. నకిరేకల్ నియోజకవర్గంలో మరింత అభివృద్ధి జరగాలంటే బిఆర్ఎస్ పార్టీ మళ్లీ అధికారంలోకి రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ జడల ఆది మల్లయ్య, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కూరెళ్ళ లింగస్వామి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ మెండే సైదులు, కౌన్సిలర్స్ బెల్లి సత్తయ్య, పందిరి గీత రమేష్, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పొన్నం లక్ష్మయ్య, నాయకులు శేపూరి రవీందర్ మలిదశ తెలంగాణ ఉద్యమ నాయకులు కునూరు సంజయ్ దాస్ గౌడ్, గొదుమగడ్డ జలెందర్ రెడ్డి, గుండెబోయిన సైదులు, జమాండ్ల శ్రీనివాస్ రెడ్డి, శిలివేరు శేఖర్, వివిధ హోదాలలో ఉన్న నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## జడ్పీహెచ్ఎస్ పెనుగొండ లో ఎన్ఎంఎంఎస్ బుక్స్ అందజేత

**మహబూబాబాద్ విశాల భారతి:** ఎడ్యుకేషన్ ఫౌండేషన్ తెలుగు సేవా సమితి ఆఫ్ నెబ్రాస్క వారి ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ,పెనుగొండ నందు ఎన్ఎంఎంఎస్ రాయబోయే ఎనిమిదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు పుస్తకాలు అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఇంఛార్జి ప్రధానోపాధ్యాయులు హుస్సేన్ మాట్లాడుతూ... స్ఫూర్తి ఫౌండేషన్ వారు పేద పిల్లలపై చూపించే ఔదార్యానికి కృతజ్ఞతలు తెలపడం జరిగింది. అదేవిధంగా స్ఫూర్తి ఎడ్యుకేషన్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ... పేద పిల్లలకు అన్ని రకాలుగా సహకారం అందించాలని అటువంటి ఉద్దేశంతో ఈ పుస్తకాలు అందివ్వడం జరుగుతుందని ఈ పరీక్షలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు ఇంటర్మీడియట్ వరకు ప్రతి సంవత్సరం 12000 చొప్పున స్కాలర్షిప్ వస్తుందని కావున విద్యార్థులు బాగా చదివి ఉత్తీర్ణులు కావాలని పేర్కొనడం జరిగింది. ఇంకా ఈ కార్యక్రమంలో కోశాధికారి ఆకుల శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి మేకల కృష్ణయ్య, ఉపాధ్యాయులు అంజయ్య, వి.గురునాథ్ రావు సామసత్యం, శ్రీనివాస్ రావు, కొలిశెట్టి భాస్కర్, గిరి, కిషన్, భీముడు, శ్రీను, యాకమ్మ, సుమతి,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.





# డిసెంబర్ 7న మీరంతా 'హాయ్ నాన్న' తో ప్రేమలో పడిపోతారు

## ట్రైలర్ లాంచ్ ఈవెంట్ లో నేచురల్ స్టార్ నాని

నేచురల్ స్టార్ నాని మోస్ట్ అవైటెడ్ పాన్ ఇండియా ఎంటర్‌టైనర్ 'హాయ్ నాన్న'. వైర ఎంటర్‌టైన్‌మెంట్ మొదటి ప్రొడక్షన్ వెంచర్ గా రూపొందిన ఈ చిత్రం ద్వారా శౌర్యువ్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ప్రేక్షకులు ఎంతో ఉత్సాహంగా ఎదురుచూస్తున్న ఈ చిత్రం థియేట్రికల్ ట్రైలర్ ని గ్రాండ్ లాంచ్ చేశారు. నాని ఒక రాజు కథను చెప్పడంతో ట్రైలర్ ప్రారంభమవుతుంది. శృతి హాసన్, విరాజ్ భార్యగా, మహి తల్లిగా రివిల్ అవుతుంది. ట్రైలర్ ముందుకు వెళుతున్న కొద్దీ కథలో చాలా లేయర్లు ఆసక్తిగా తెరపైకి వస్తాయి. ప్రేమకథలో మ్యాజిక్ ఉంది, తండ్రీకూతుళ్ల ఎమోషన్ ప్రతిఒక్కరినీ హత్తుకుంటుంది. దర్శకుడు శౌర్యువ్ పూర్తిస్థాయి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ ని అద్భుతంగా మలిచాడు. రెగ్యులర్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌లకు భిన్నంగా కథను చాలా కొత్త తరహాలో ప్రజెంట్ చేశాడు. దసరాలో మాస్ క్యారెక్టర్ తర్వాత నాని పూర్తిగా ఫ్యామిలీ మ్యాన్ పాత్రలో కనిపించడం కొత్తగా వుంది. తండ్రిగా, ప్రేమికుడుగా వైవిధ్యమైన పాత్రలో అద్భుతంగా నటించారు నాని. తన బ్రిలియంట్ పెర్ఫార్మెన్స్ తో కట్టిపడేశారు. మృణాల్ ఠాకూర్ మనసుని ఆకట్టుకునే నటన కనబరిచింది. శృతి హాసన్ శ్రుతి హాసన్ ప్యాకేజీ. బేబీ కియారా ఖన్నా చాలా క్యూట్ గా మనసుల్ని దోచేసింది. ట్రైలర్ లాంచ్ ఈవెంట్ లో నేచురల్ స్టార్ నాని మాట్లాడుతూ.. ఇప్పటివరకూ నేను చేసిన సినిమాల్లో నన్ను నేను తెరపై చుసుకున్నపుడు 'వీడెవడో బావున్నాడు' అని అనిపించింది 'హాయ్ నాన్న' సినిమాకే(నవ్వుతూ). శౌర్యువ్ రాసుకున్న కథలో సాన్ జాన్ చూపించిన విజివల్స్ చాలా బావుంటాను. టీజర్ పాటలు ఇప్పుడు ట్రైలర్ చూశారు. కానీ మీరు ఇంకా చూడనిది, ఊహించనిది సినిమాలో బోలెడంత వుంది. మీరంతా సినిమాతో ప్రేమలో పడిపోవడం ఖాయం. సినిమా అనేది నాకు ఆక్సిజన్ తో సమానం. సినిమా అనేది నిజంగా నా ఊపిరి. ఆ ఊపిరి మీద ఒట్టేసి చెబుతున్నా... డిసెంబర్ 7కి మీరంతా ప్రేమలో పడిపోయే సినిమా వస్తుంది. ఆ భాద్యత నాది, మా టీం అందరిది

బాక్సాఫీసు బాధ్యత మీది. ప్రామిస్. అందరికీ పేరుపేరునా లవ్ యూ సో మచ్'' అన్నారు. రైటర్ కాశి మాట్లాడుతూ.. ఈ అవకాశం ఇచ్చిన దర్శక నిర్మాతలు కృతజ్ఞతలు. శౌర్యువ్ అద్భుతమైన కథ రాశారు. ఈ కథ విన్న తర్వాత స్పెల్ బౌండ్ అయిపోయాను. కొత్త రచయిత దర్శకులకు స్ఫూర్తిని ఇచ్చే హీరో నాని గారు. మంచి కథని ప్రోత్సహించే హీరో. ఆయనకు కథ నచ్చితే చాలు. మరో విషయం గురించి అలోచించరు. శౌర్యువ్ గారి ప్రతిభని డిసెంబర్ 7న చూస్తారు. ఈ చిత్రంలో పని చేసిన అందరికీ ధన్యవాదాలు. ఈ సినిమాని అందరూ థియేటర్ లో చూడాలి'' అని కోరారు. ఈ వేడుకలో దర్శకుడు శౌర్యువ్, నిర్మాత మోహన్ చెరుకూరి, విజయేందర్ రెడ్డి చిత్ర యూనిట్ సభ్యులు పాల్గొన్నారు.

# హరోం హర పవర్ ఆఫ్ సుబ్రమణ్యం టీజర్



హీరో సుధీర్ బాబు పాన్ ఇండియా చిత్రం 'హరోం హర'. సెహరి ఫేమ్ జ్ఞానసాగర్ ద్వారక దర్శకత్వంలో ఎస్ఎస్ సి (శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర సినిమాస్) బ్యానర్‌పై సుమంత్ జి నాయుడు ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. సుధీర్ బాబుకు ఇది అత్యంత భారీ బడ్జెట్ మూవీ. ది రివోల్ట్ అనేది సినిమా ట్యాగ్‌లైన్. తాజాగా ఈ చిత్రం టీజర్ అప్డేట్ ఇచ్చారు మేకర్స్. 'హరోం హర' పవర్ ఆఫ్ సుబ్రమణ్యం టీజర్ నవంబర్ 27న విడుదల కానుంది. అనౌన్స్ మెంట్ పోస్టర్ లో నిప్పుల కొలిమిలో ఓ ప్రత్యేకమైన ఆయుధాన్ని కాల్చుతూ మజిల్డ్ బాడీతో ఇంటెన్స్ లుక్ లో కనిపించారు సుధీర్ బాబు. ఈ పోస్టర్ చాలా క్యురియాసిటీని పెంచింది. ఈ చిత్రంలో మాళవిక శర్మ హీరోయిన్ గా నటిస్తోంది. సునీల్, అక్షర కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఇప్పటికే విడుదలైన పోస్టర్స్ కు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. చిత్తూరు జిల్లా కుప్పంలో 1989 నాటి నేపథ్యంలో సాగే 'హరోం హర' కథలో సుధీర్ బాబు కుప్పం యాసలో డైలాగులు పలకనున్నారు.



# షూటింగ్ పూర్తి 'ఈగల్'

మాస్ మహారాజా రవితేజ మోస్ట్ ఎవైటెడ్ ఇంటెన్స్ అండ్ యూనిక్ యాక్షన్ థ్రిల్లర్ 'ఈగల్' థియేట్రికల్ రాకకు కౌంట్ డౌన్ ప్రారంభమైంది. కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో టాలీవుడ్ ప్రముఖ నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై తెరకెక్కిన ఈ చిత్రం సంక్రాంతి కానుకగా జనవరి 13న విడుదలకు సిద్ధమవుతోంది. తాజాగా మేకర్స్ ఈగల్ నుంచి రవితేజ సరికొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. 50 డేస్ కౌంట్‌డౌన్ పోస్టర్‌లో రవితేజ డెస్క్‌పై చాలా ఆయుధాలతో కనిపించారు. స్టైలిష్ డ్రెస్సింగ్ లో చాలా ఇంటెన్స్ లుక్ లో ఆకట్టుకున్నారు. ఇప్పటికే ఈ సినిమా షూటింగ్ పూర్తయింది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. టీజర్ అద్భుతమైన రెస్పాన్స్ తో క్యూరియాసిటీ పెంచింది. కౌంట్‌డౌన్ ప్రారంభం కావడంతో మేకర్స్ మరింత దూకుడు పెంచారు.



# 'డబుల్ ఇస్మార్ట్' లో మణిశర్మ ఆన్ బోర్డ్

సెన్సేషనల్ డైరెక్టర్ పూరీ జగన్నాథ్, మెలోడీ బ్రహ్మ మణిశర్మలది బ్లాక్ బస్టర్ కాంబినేషన్. పోకిరి, చిరుత, ఇస్మార్ట్ శంకర్ చిత్రాలు చార్ట్ బస్టర్ ఆడియో, బాక్సాఫీస్ హిట్స్ గా నిలిచాయి. ఉస్తాద్ రామ్ పోతినేనితో దర్శకుడు పూరీ జగన్నాథ్ చేస్తున్న తాజా చిత్రం 'డబుల్ ఇస్మార్ట్' కోసం ఈ బ్లాక్ బస్టర్ కాంబినేషన్ మరోసారి కలిసి పనిచేస్తున్నారు. ఇస్మార్ట్ శంకర్ మ్యూజికల్ గా పెద్ద హిట్ అయ్యింది. సీక్వెల్ ఖచ్చితంగా చార్ట్‌బస్టర్ ఆల్బమ్‌ను అందించనుంది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ ముంబైలో జరుగుతోంది. బాలీవుడ్ స్టార్ సంజయ్ దత్ ఈ చిత్రంలో ఇంపార్ట్టెంట్ ,లెన్తీ రోల్ ని పోషిస్తున్నారు. ఇందులో ప్రముఖ నటీనటులు కూడా ముఖ్యమైన పాత్రల్లో నటిస్తున్నారు. రామ్, సంజయ్ దత్ పేస్ ఆఫ్ చూడటానికి అభిమానులు ఆసక్తిగా ఉన్నారు. రామ్, పూరీ జగన్నాథ్ డెడ్లీ కాంబినేషన్‌లో డబుల్ ఇస్మార్ట్ చిత్రాన్ని పూరీ కనెక్ట్స్ బ్యానర్‌పై పూరి జగన్నాథ్, ఛార్మి కౌర్ నిర్మిస్తున్నారు. పూరి జగన్నాథ్ బిగ్ స్పాన్ వున్న కథను రాశారు. పూర్తిగా స్టైలిష్ అవతార్ లో ప్రధాన నటీనటులను ప్రజెంట్ చేస్తున్నారు. సినిమాలో రామ్ స్టైలిష్ బెస్ట్ లుక్ లో కనిపించనున్నారు.

# 'అయ్యగారు '(పెళ్ళికి రెడీ ) టీజర్ గ్లింప్స్ విడుదల



ఏంజల్స్ ప్రొడక్షన్స్ సంయుక్తంగా... కొత్త దర్శకుడు అర్మాన్ మెరుగు దర్శకత్వంలో తెరకెక్కుతోన్న చిత్రం అయ్యగారు (పెళ్ళికి రెడీ) ఎనర్జిటిక్ టైటిల్‌తో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని ఎ. వెంకట రమణ నిర్మిస్తున్నారు. తాజాగా ఈ చిత్రం టీజర్ గ్లింప్స్ ని ప్రముఖ దర్శకుడు అజయ్ భూపతి ఆవిష్కరించి చిత్ర యూనిట్ కు శుభాకాంక్షలు తెలిపారు. మంచి కామిడీ మరియు యూత్ ఫుల్ ఎంటర్టైన్మెంట్ లా ఉంది అని చెప్పారు. ఈ సందర్భంగా దర్శకుడు, అర్మాన్ మెరుగు గారు మాట్లాడుతూ.. ఈ చిత్రానికి తానే దర్శకత్వం, మరియు హీరోగా నటిస్తున్నానని, నేటి యువత కు అద్దం పట్టేలా ఒక సెన్సిటివ్ పాయింట్ ని ఎంటర్టైన్మెంట్ తో మిలితం చేసి తెరకేక్కిస్తున్న చిత్రం ఇది. అందరినీ నవ్విస్తూ మనిషి యొక్క విలువలు చెప్పడమే మా సినిమా ముఖ్య ఉద్దేశం. ఈ చిత్రం తప్పకుండ ప్రేక్షకులను అల్లరిస్తుందని నమ్ముతున్నాం అని అన్నారు. దర్శకత్వం మరియు నటన తో పాటు సంగీతం కూడా తానే వహిస్తున్నట్లు తెలిపారు. నిర్మాత వెంకట రమణ గారు మాట్లాడుతూ.. దర్శకుడు అర్మాన్ చెప్పిన కథ నచ్చడం తో ఈ కథను ఎలాగైనా ప్రజల్లోకి తీసుకురావాలని నిర్మించడం జరిగిందని, తప్పకుండ ప్రేక్షకులు మా సినిమా ను ఆదరిస్తారని ఆశిస్తున్నామని అన్నారు.

# డిసెంబర్ 8న హాట్ స్టార్ లో 'వధువు' వెబ్ సిరీస్



సరికొత్త కంటెంట్ తో ప్రేక్షకుల్ని ఆకట్టుకుంటున్న డిస్నీ ప్లస్ హాట్ స్టార్ అందిస్తున్న మరో ఇంట్రెస్టింగ్ వెబ్ సిరీస్ "వధువు". ఈ వెబ్ సిరీస్ లో అవికా గోర్, నందు, అలీ రెజా కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ వెబ్ సిరీస్ ను ఎస్వీఎఫ్ బ్యానర్ లో శ్రీకాంత్ మొహ్తా, మహేంద్ర సోని నిర్మిస్తున్నారు. పోలూరు కృష్ణ దర్శకత్వం వహిస్తున్నారు. డిసెంబర్ 8వ తేదీ నుంచి "వధువు" వెబ్ సిరీస్ స్ట్రీమింగ్ కాబోతోంది. ఇవాళ ఈ వెబ్ సిరీస్ ట్రైలర్ రిలీజ్ చేశారు. "వధువు" వెబ్ సిరీస్ ట్రైలర్ ఎలా ఉందో చూస్తే...'వెయ్యి అబద్ధాలు ఆడైనా ఒక పెళ్లి చేయాలంటారు. కానీ ఈ పెళ్లిలో అన్నీ రహస్యాలే అంటూ పెళ్లి కూతురు ఇందు చెప్పిన డైలాగ్ తో ట్రైలర్ ప్రారంభమైంది. ఆనంద్ ను పెళ్లి చేసుకుని అత్తవారింటికి వెళ్లిన ఇందుపై వివిధ రకాలుగా హత్యా యత్నాలు జరుగుతుంటాయి. ఇవన్నీ అనుకోకుండా జరిగినట్లు కాకుండా.. ఎవరో కావాలని చేసినట్లే ఉంటాయి. అత్తవారింట్లో ప్రతిఒక్కరి ప్రవర్తన అనుమానాస్పదంగా కనిపిస్తుంటుంది. ఓ అపరిచిత క్యారెక్టర్ లోని మహిళ అసలైన ఆట ఇప్పడే మొదలైంది అనడం... ఇందుకు రాబోతున్న ప్రమాదాలను సూచిస్తుంది. ఇందు ఈ మిస్టరీలోని నిజాల్ని తెలుసుకుందా..?ప్రశ్నలా మిగిలిన అత్తవారింటి ప్రవర్తన వెనుక కారణాలు కనుక్కుందా? అనే సందేహాలతో వధువు ట్రైలర్ ఆసక్తికరంగా కంప్లీట్ అయ్యింది. వధువు వెబ్ సిరీస్ చూడాలనే క్యూరియాసిటీ ట్రైలర్ క్రియేట్ చేసింది.





# సీట్ ఎడ్జ్ రివేంజ్ థ్రిల్లర్ అక్క

ఇండియన్ సినీ ఇండస్ట్రీలో భారీ సినిమాలను రూపొందిస్తూ తనదైన గుర్తింపును సంపాదించుకున్న ప్రొడక్షన్ హౌస్ యష్ రాజ్ ఫిలిమ్స్. మరో ఆసక్తికరమైన ప్రాజెక్ట్‌కి శ్రీకారం చుట్టింది. సీట్ ఎడ్జ్ రివేంజ్ థ్రిల్లర్ జోనర్‌లో పీరియాడిక్ థ్రిల్లర్‌గా వెబ్ సిరీస్‌ను తెరకెక్కించనున్నారు. చిత్ర పరిశ్రమలో విలక్షణమైన పాత్రలతో మెప్పిస్తోన్న వెర్సటైల్ యాక్టర్స్ కీర్తి సురేష్, రాధికా ఆప్టే ఇందులో ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు."మన చిత్ర పరిశ్రమలో కీర్తి సురేష్, రాధికా ఆప్టే వంటి నటీమణులు ఉండటం అనేది మనకు ఓ బహుమానంగా చెప్పొచ్చు. వారు సహజ సిద్ధమైన నటనతో మెప్పిస్తారు. వారి అద్భుతమైన నటనతో ప్రశంసలను పొంది తద్వారా తమదైన క్రేజ్‌ను వారు సంపాదించుకున్న సంగతి తెలిసిందే. పోటా పోటీగా నటించే వీరిద్దరూ కలిసి 'అక్క' అనే స్ట్రీమింగ్ ప్రాజెక్ట్‌తో అలరించబోతున్నారు. ఇదే ఇప్పుడు ట్రేడ్ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది" అని ట్రేడ్ వర్గాలు పేర్కొన్నాయి. ఆదిత్య చోప్రా నిర్మాతగా ధర్మరాజ్ శెట్టి అనే డెబ్యూ డైరెక్టర్ ఈ ప్రాజెక్ట్‌ని రూపొందిస్తున్నారు. 'అక్క' ప్రాజెక్ట్‌పై డైరెక్టర్ విజన్‌ని గుర్తించిన ఆదిత్య చోప్రా భారీ బడ్జెట్‌తో 'అక్క' సిరీస్‌ను వైఆర్‌ఎఫ్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై నిర్మిస్తున్నారు. దీనికి సంబంధించిన వివరాలను సీక్రెట్‌గానే ఉంచుతున్నారంటూ సన్నిహిత వర్గాలు పేర్కొంటున్నాయి.